ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..

21.5.2025
బుధవారం Wednesday

సంపుటి (volume): 1
సంచిక (Issue): 330

పేజీలు : 14
Pages : 14

Published from : Karimnagar
Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి
నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## సీఎంతో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ శ్రీ వాలెరీ ఖోడ్జాయేవ్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తెలంగానలో చేపట్టిన అభివృద్ధి పనులను, పెట్టుబలుకు సంబంధించిన అంశాలను చర్చించారు. ఫ్యూచటర్ సిటీతో పాటు పలు అంశాలు చర్చకు వచ్చినట్లు సమాచారం. - హైదరాబాద్,మే 20





02

# కాళేశ్వరం కమిషన్ దూకుడు

## విచారణలో మరింత వేగం

మాజీ సీఎం కేసీఆర్ తదితరులకు నోటీసులు

జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం

6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు నోటీస్లు

కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది.

### కుట్రపూరితంగా నోటీసులు

కేసీఆర్‌కు నోటీసులపై కవిత
కాళేశ్వరం కమిషన్ కాదు...
కాంగ్రెస్ కమిషన్

### చట్టం ముందు అందరూ సమానమే

కాళేశ్వరం విచారణకు
కేసీఆర్ హాజరు కావాలి
మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య

### కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల
కుట్రరాజకీయయం
బీజెపి నేత ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్



## వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ
సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం

.. వివరాలు 4లో



03

## భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

### జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే

కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం
భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు
మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి



## ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం మాత్రమే

పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు
కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే
ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

.. వివరాలు 4లో

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నలు

లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు

పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా

**న్యూఢిల్లీ,మే 20 :** హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా

మిగతా 2 లో



## ఆపరేషన్ సిందూర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అరెస్ట్

## మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

పెంచిన జీతాలు ఎలా తగ్గిస్తారో చెప్పాలి
తెలంగాణ రైజింగ్ అంటే ఇదేనా
సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,మే 20 :** మినీ అంగన్వాడీ కార్యకర్తలను అంగన్వాడీలుగా గుర్తించి పూర్తి జీతం చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. అంగన్వాడీలుగా గుర్తించి ఏడాది దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం వారికి ఇప్పటికీ పెరిగిన జీతం ఇవ్వలేదని



మిగతా 3 లో



02

## గుల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి


హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే.



## పాక్ ఆర్మీ చీఫ్‌కు ప్రమోషన్

ఫీల్డ్ మార్షల్‌గా పదోన్నతి

.. వివరాలు 3లో



03

## ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

చిక్కుకు పోయిన వందలాదిమంది యాత్రికులు



02

## నిన్న పెళ్లి... నేడు రిసెప్షన్

కరెంట్ షాక్‌తో వరుడు మృతి
గ్రామంలో విషాదఛాయలు



03

## రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం
మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం
ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలసుల గుర్తింపు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# కాళేశ్వరం కమిషన్ దూకుడు

**విచారణలో మరింత వేగం**

**మాజీ సీఎం కేసీఆర్ తదితరులకు నోటీసులు**

**జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం**

**6న హరీష్ రావు,**

**9న ఈటెలల**

**హాజరుకు నోటీస్లు**



**హైదరాబాద్,మే 20 :** కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్‌ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## కాళేశ్వరం కమిషన్ నోటీసులు

**హుటాహుటిని కెసిఆర్‌ను కలిసిన హరీష్ రావు**

**గజ్వేల్,మే 20 :** కాళేశ్వరం విచారణ కమిషన్ నోటీసులు జారీచేసిన నేపథ్యంలో హుటాహుటిన హరీష్ రావు ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో కెసిఆర్‌ను కలిసారు సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు కలిశారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. జూన్ 5న విచారణకు రావాలని కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీ-సులు జారీ చేసిన సంగతి తెలిసిందే. కేసీఆర్‌తోపాటు హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌కు కూడా కమిషన్ నోటీసులిచ్చింది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారికి కమిషన్ నోటీ-సులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది.

## కుట్రపూరితంగా నోటీసులు

**కేసీఆర్‌కు నోటీసులపై కవిత**



**హైదరాబాద్,మే 20 :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నుంచి నోటీసులు జారీ అయిన నేపథ్యంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా స్పందించారు. ఈ నోటీ-సులను ఖండిస్తూ ఆమె తన అధికారిక సోషల్ మీడియా ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఈ సందర్భంగా ఆమె, ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ కి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. అది కాళేశ్వరం కమిషన్ కాదు... కాంగ్రెస్ కమిషన్ అని మ-రోసారి తేటతెల్లమైందని అన్నారు. కాళేశ్వరం ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించిన బృహత్ ప్రాజెక్టు. తెలంగాణ ప్రజల తరతరాల దాహార్తిని తీర్చడానికి, తెలంగాణ పొలాల్లోకి గోదావరి నీళ్లను గళగళా తరలించడానికి కట్టిన ప్రాజెక్టు. తాను కలలు గన్న తెలంగాణను కోటి ఎకరాల మాగాణంగా తీర్చిదిద్దడానికి కేసీఆర్ గారు కట్టిన ప్రాజెక్టే కాళేశ్వరం అంటూ తెలిపారు. ఇది రాజకీయ కక్షతో, కుట్రతో ఇచ్చిన ఈ నోటీ-సులు, వేసిన కమిషన్లు కాలక్రమంలో తప్పకుండా న్యాయాన్ని గెలిపిస్తాయి. నిజాలన్నీ బయటకు వస్తాయని, రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు-నాట్లు- ఆమె రాసుకొచ్చారు. చూడాలి మరి నేడు జారీ అయినా నోటీ-సులకు ఎలాంటి సమాధానాలు ఇవ్వబోతున్నారో నాయకులు. ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన ప్రజానాయకుడు కేసీఆర్ గారికి రాజకీయ దురుద్దేశంతో, కుట్రపూరితంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసిన కాళేశ్వరం కమిషన్ నోటీ-సులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

## కాళేశ్వరం విచారణను నీరుగార్చే కుట్ర

**బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కుట్రరాజకీయయం**

**బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**



**హైదరాబాద్,మే 20 :** కాళేశ్వరం కూలడానికి కారణమేవరో తేల్చడానికి ఇంత ఆలస్యమెందుకని బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. కాళేశ్వరం విచారణను నీరు గార్చేందుకు ప్రయత్నం జరుగుతోందని అన్నారు. విద్యుత్తు కొనుగోళ్ల విషయంలోనూ విచారణను నీరుగార్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య డీల్ కుదరడం వల్లే ఈ విచారణలను పక్కదోవ పట్టిస్తున్నారని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు కొన్ని వేల కోట్లు- ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేశారని ప్రభాకర్ అన్నారు. సాగునీరు ఇచ్చే సమయానికి ఆ ప్రాజెక్టు కుంగిపోయిందని చెప్పారు. రేవంత్ ప్రభుత్వం ధాన్యాన్ని కొనకుండా రైతులను ఇబ్బంది పెడుతోందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. దళారులకు ధాన్యం వదిలిపెట్టడంతో ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. ధాన్యం కొనేవారు లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. ధాన్యం కేంద్రాలను మండల స్థాయిలో ఎందుకు ప్రారంభించడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి ఫిర్యాదు చేస్తానని చెప్పారు. బీర్లు, భూములు అమ్ముతున్న ప్రభుత్వం తాజాగా రాష్ట్రమంతా అందాల భామలను తిప్పుతోందని ఎద్దేవా చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదల చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తెలంగాణ బీజేపీ అధ్యక్ష ఎంపిక రొటీన్ ప్రాసెస్‌లో జరుగుతుందని తెలిపారు. త్వరలో అధ్యక్షుడి ఎంపిక ఉంటుందని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పేర్కొన్నారు.

## నిన్న పెళ్లి...నేడు రిసెప్షన్

**కరెంట్ షాక్‌తో వరుడు మృతి... గ్రామంలో విషాదఛాయలు**

**మహబూబ్‌నగర్,మే20 :** వధువు కాళ్ల పారాణి ఆరకముందే పెను విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కూతురు కట్టుకున్న కలల సౌధం పేక మేడలా కూలిపోయింది. పెళ్లి జరిగిన మరుసటి రోజే పెళ్లి కుమారుడు చనిపోయాడు. రిసెప్షన్‌కు కొన్ని గంటల ముందు వరుడు విగత జీవిలా మారాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లాలో చోటు-చేసుకుంది. ఈ పెను విషాదానికి సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. మహబూబ్‌నగర్ జిల్లా, బయ్యారం మండలం, కోడిపుంజుల తండాకు చెందిన25 ఏళ్ల ఇస్లావత్ నరేష్, అదే ప్రాంతానికి చెందిన 21 ఏళ్ల జాహ్నవికి ఘనంగా పెళ్లి జరిగింది. మంగళవారం రిసెప్షన్‌కు ఏర్పాట్లు జరుగుతూ ఉన్నాయి. మరికొన్ని గంటల్లో రిసెప్షన్ మొదలవ్వనుంది. నరేష్ కరెంట్ మోటార్ ఆన్ చేస్తుండగా.. షాక్‌కు గురయ్యాడు. అక్కడికక్కడే ప్రాణాలు విడిచాడు. నరేష్ చనిపోవటం జాహ్నవి తట్టుకోలేకపోయింది. కళ్లు తిరిగి పడిపోయింది. వెంటనే ఆమెను ఆస్పత్రికి తరలించారు. నరేష్ మరణంతో కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. నరేష్ పెళ్లి రిసెప్షన్ రోజే కన్నుమూయటంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై ప్రశ్నలు

మొదటి పేజీ తరువాయి



పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-క్వై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు- అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా జరుగుతోందని చెప్పారు.

## ఆపరేషన్ సిందూర్‌పై అనుచిత వ్యాఖ్యలు

**అశోక యూనివర్సిటీ ప్రొఫెసర్ అరెస్ట్**

**న్యూఢిల్లీ,మే20 :** ఆపరేషన్ సిందూర్‌పై వివాదాస్పద పోస్ట్ చేసిన అశోక యూనివర్సిటీ- ప్రొఫెసర్‌ను హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సోనేపట్ కోర్టులో ప్రవేశపెట్టి ఏడు రోజుల రిమాండ్‌ను కోరగా.. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. ప్రొఫెసర్ అలీ ఖాన్ మహ్మదాబాద్.. పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌లో భారత్ సైనిక చర్య, ఆపరేషన్ సిందూర్‌పై వివాదాస్పద పోస్ట్ చేశారు. ఆపరేషన్ సిందూర్ గురించి కల్నల్ ఖురేషి, వింగ్ కమాండర్ సింగ్ మీడియా సమావేశాలను ఉద్దేశిస్తూ.. వంచన అని అభివర్ణించారు. ఆయన సోషల్ మీడియా పోస్ట్ సాయుధ దళాలను, ఆపరేషన్ సిందూర్‌పై మీడియా సమావేశాలకు ప్రధాన ప్రతినిధిగా ఉన్న మహిళా అధికారులు, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లను విమర్శించేదిగా, అగౌరవపరిచేదిగా ఉందని హర్యానాలోని బిజెపి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి యోగేష్ జతేరి ఫిర్యాదు మేరకు అరెస్టు చేశారు. హర్యానా రాష్ట్ర మహిళా కమిషన్ కూడా ప్రత్యేక కేసు దాఖలు చేసింది. అయితే, ప్రొఫెసర్ తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని, కేవలం తన రాజ్యాంగ స్వేచ్ఛా హక్కును ఉపయోగించుకుంటు-న్నానని మహ్మదాబాద్ చెప్పాడు.

## గల్జార్‌హౌజ్ అగ్నిప్రమాదం

**ప్రమాదాలపై ఐదుగురు అధికారులతో కమిటీ**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**హైదరాబాద్,మే 20 :** హైదరాబాద్ చార్మినార్ పరిసర ప్రాంతాల్లో గుల్జార్ హౌజ్ వద్ద ఈ నెల 18న జరిగిన అగ్ని ప్రమాదం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడంతో పాటు-, ఆరుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని నియమించింది. ఈ నిర్ణయం నేపథ్యంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ, ప్రభుత్వ చర్యలపై స్పష్టతనిచ్చారు. ఈ విచారణ కమిటీకి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురశెట్టి, సీపీ సీవీ ఆనంద్, ఫైర్ డీజీ నాగిరెడ్డి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ వంటి కీలక పదవులలో ఉన్న అధికారులను నియమించారు. ఈ కమిటీ బాధ్యత, గుల్జార్ హౌజ్ అగ్ని ప్రమాదం జరిగిన కారణాలు, ఘటన అనంతరం తీసుకున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయడం. కేవలం కారణాలపై నివేదిక తయారు చేయడమే కాకుండా, భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రజలకు ఎలా అవగాహన కల్పించాలి, క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పులు చేయాలి వంటి విషయాలపై కమిటీ- స్పష్టమైన ప్రతిపాదనలు సమర్పించనుంది. ఘటనపై నివేదిక అందిన అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర ఉన్నతాధికారులు సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీసుకుంటారని మంత్రి పొన్నం వెల్లడించారు. ప్రజల ప్రాణాలు విలువైనవని, భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వదని ఆయన స్పష్టం చేశారు. ఇటు-వంటి ఘటనలపై సున్నితంగా స్పందించడమే కాకుండా, తక్షణమే పరిష్కార మార్గాలు అన్వేషించడంలో రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఈ కమిటీ- ఏర్పాటు- ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు.

## చార్మినార్ అగ్నిప్రమాద ఘటన

**క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తి**

**హైదరాబాద్,మే20 :** చార్మినార్ గుల్జార్‌హౌస్ సమీపంలోని ఓ భవనంలో జరిగిన అగ్ని ప్రమాద ఘటనపై క్లూస్ టీమ్ అధికారుల విచారణ పూర్తయింది. ఇంటి లోపలికి వెళ్లి క్లూస్ టీమ్ ఘటనా స్థలాన్ని పరిశీలించింది. గోడలు బీటలు వారినట్లు- అధికారులు గుర్తించారు. భవనం కూలిపోయే అవకాశం ఉన్నట్లు- అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవనంలో 14 ఏసీలు ఉన్నట్లు- అధికారుల విచారణలో వెల్లడైంది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. దీనిపై ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోంది. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు- రాష్ట్ర ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. మరోవైపు ఈ ఘటనపై రాష్ట్ర మానవ హక్కుల సంఘం స్పందించింది. 17 మంది మృతిపై జూన్ 30లోగా నివేదిక సమర్పించాలని సీఎస్‌తోపాటు- హైదరాబాద్ సీపీ, అగ్నిమాపక డీజీ, టీ-ఎస్ఎస్పీడీసీఎల్ చీఫ్ ఇంజినీర్లకు ఆదేశాలు జారీ చేసింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
21 మే 2025


# భూ సమస్యల శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**జూన్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వే**

**కొత్తగా 6 వేల మంది సర్వేయర్ల నియామకం**

**భూభారతి చట్టంతో భూయజమానులకు హక్కు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**పెద్దపల్లి,మే20 :** భూ సమస్యల శాశ్వత పరిష్కరారానికి కొత్తగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జూన్ రెండవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా భూముల సర్వేలు ప్రారంభం అవుతాయని, ఆగస్టు 15 నాటికి రాష్ట్రంలో రెవిన్యూ సమస్యలన్నీ పరిష్కారం చేస్తామని తెలిపారు. అందుకోసం 6 వేల మంది సర్వేయర్లను కొత్తగా నియమిస్తున్నట్లు- చెప్పారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరితోటలో భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ప్రతి సర్వే నెంబర్ ను తెలిపేలా భూములకు భూదార్ కార్డులు ఇస్తామని ఈ సందర్భంగా చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం అధికారులు గ్రామాల్లోకి వచ్చి సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో పేద వారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని భరోసా ఇచ్చారు. ప్రతి నియోజకవర్గానికి సంవత్సరానికి 3 వేల 5 వందల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి తెలిపారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం దేశానికే ఆదర్శమని ఐటీ- శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. భూ భారతి రెవిన్యూ అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రజలను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఆర్ధిక వ్యవస్థ బాగాలేకున్న సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపడం లేదన్నారు. పేదవారిని ఇబ్బంది పెట్టకుండా రెవిన్యూ అధికారులు పని చేయాలని ఆదేశించారు. ఎన్నికల హామిలో భాగంగా ధరణి స్థానంలో భూభారతీ రెవిన్యూ చట్టం తీసుకొచ్చామని.. రాష్ట్రం నిధుల లేమితో సతమత మవుతున్న ఆర్థిక వ్యవస్థను దారిలో పెడుతున్నామని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మోడీ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విజయ రమణారావు, రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్‌కు ప్రమోషన్

**ఇస్లామాబాద్,మే 20 :** భారత్-పాక్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ దాయాది దేశం పాకకలో కీలక పరిణామం చోటుచేసుకుంది. అక్కడి సైన్యాధ్యక్షుడు జనరల్ ఆసిం మునీర్‌కు ప్రభుత్వం ప్రమోషన్ ఇచ్చింది. దేశంలో అత్యున్నత సైనిక హోదా కలిగిన 'ఫీల్డ్ మార్షల్'గా నియమించేందుకు అక్కడి కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిసింది. ఇటీ-వల భారత్-పాకిస్థాన్‌ల మధ్య చోటు-చేసుకున్న ఘర్షణలో ఆసిం మునీర్ కీలక పాత్ర వహించినట్లు- దాయాది దేశం భావిస్తోందట. ఇందులో తామే పైచేయి సాధించినట్లు- చెబుతున్నట్లు- సమాచారం. ఇలా వారి సాయుధ బలగాలను ముందుండి నడిపించినందుకే ఆర్మీ చీఫ్‌కు తాజా ప్రమోషన్ కట్టబెట్టినట్లు- స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' ద్వారా పాక్‌లోని ఉగ్ర, సైనిక స్థావరాలను తీవ్రంగా ధ్వంసం చేసిన విషయం


తెలిసిందే. ఇందుకు సంబంధించి అనేక ఆధారాలను కూడా భారత సైన్యం విడుదల చేసింది. ఈ క్రమంలో పదుల సంఖ్యలో పాకిస్థాన్ సైనికులు, అధికారులు మృతి చెందారని, అనేకమంది పాక్ సైనికులు గాయపడినట్లు- భారత సైనిక వర్గాలు వెల్లడించాయి. అయినప్పటికీ తమదే పైచేయి అని భ్రమలో ఉన్న పాకిస్థాన్.. తమ సైన్యాధ్యక్షుడికి పదోన్నతి కల్పించడం గమనార్హం.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు

**చిక్కుకు పోయిన వందలాదిమంది యాత్రికులు**

**డెహ్రాడూన్,మే 20 :** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్ మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగి పడడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితోపాటు- స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటు- లోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయ చర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని, అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని, సూచించారు. ఐదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్ మానసరోవర్ యాత్రను ఈ ఏడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్టు- కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్ లోని లిపులేఖ్ పాస్ నుంచి, 10 బృందాలు సిక్కిం నాథులా పాస్ నుంచి ఈ యాత్రకు తరలివెళ్తాయని వెల్లడించింది. యాత్రకోసం దరఖాస్తులను ÷ఖపా.గు. లో సమర్పించ వచ్చని కంప్యూటర్ జనరేటెడ్ విధాపం ఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా -కై-లాస్ పర్వతం, మానసరోవర్ సరస్సు యాత్ర 2020 లో ఆగిపోయింది. ఆ తర్వాత గల్వాన్ కారణంగా భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతినడంతో యాత్ర పునరుద్ధరణ చర్యలు ముందుకు సాగలేదు. గత ఏడాది రష్యాలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ- అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి






# రాజ్‌భవన్ చోరీ కేసులో ట్విస్ట్

**హార్డ్ డిస్క్ చోరీలో శ్రీనివాస్ హస్తం**

**మార్ఫింగ్ ఫోటోలు డిలీట్ చేసేందుకే శ్రీనివాస్ యత్నం**

**ఎలాంటి ఫైళ్లు మాయం కాలేదని పోలసుల గుర్తింపు**

**హైదరాబాద్,మే 20 :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రాజ్‌భవన్ చోరీ కేసులో మరో ట్విస్ట్ బయటపడింది. తోటి మహిళా ఉద్యోగిని ఫోటోలు మార్ఫింగ్ చేసి రాజభవన్ ఉద్యోగి భయభ్రాంతులకు గురిచేసినట్లు పోలీసులు విచారణలో బయటపడింది. రాజ్‌భవన్‌లో చోరీ కేసులో నిందితుడిని పంజాగుట్ట పోలీసులు రెండుసార్లు అరెస్ట్ చేశారు. మార్ఫింగ్ ఫొటో విషయంలో మొదటి సారి అరెస్ట్ చేయగా.. రెండో సారి రాజభవన్‌లోని హార్డ్ డిస్క్ చోరీ కేసులో నిందితుడిన పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సస్పెండ్ అయినప్పటికీ సెక్యూరిటీ-ని మాయ చేసి నైట్ -టైంలో ఎంట్రీ- ఇచ్చినట్లు- పోలీసులు గుర్తించారు. అయితే ఆ ఉద్యోగి వారంలో రెండు సార్లు అరెస్ట్ కావడం సంచలనం రేపుతోంది. రాజ్ భవన్‌లో ఉద్యోగం చేస్తున్న శ్రీనివాస్ తన తోటి మహిళకు కొన్ని మార్ఫింగ్ ఫోటోలను చూపించాడు. ఎవరో తనకు ఈ ఫోటోలు పంపిస్తున్నాడు జాగ్రత్త అని చెప్పాడు. ఇంకా చాలా ఫోటోలను తన సిస్టంకు కూడా పంపించాడని భయపెట్టాడు. దీంతో కలవరానికి గురైన మహిళ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు..ఆ మార్ఫింగ్ ఫోటోలను శ్రీనివాస్ పంపించాడని తేల్చారు. దీంతో వెంటనే శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి వారం కింద రిమాండ్‌కు పంపారు. ఈ ఘటనతో రాజ్‌భవన్ అధికారులు శ్రీనివాస్‌ను సస్పెండ్ చేశారు. జైలుకు వెళ్లిన శ్రీనివాస్ రెండు రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలయ్యాడు. జైలు నుంచి వచ్చిన అతడు రాత్రి సమయంలో సెక్యూరిటీని మభ్యపెట్టి లోపలికి వెళ్ళాడు. తన కంప్యూటర్‌లో ఉన్న హార్డ్ డిస్క్‌ను చోరీ చేసుకుని వెళ్ళిపోయాడు. ఈ సంఘటనపై పోలీసులకు రాజభవన్ అధికారులు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేసిన అధికారులు సీసీ కెమెరాల ద్వారా శ్రీనివాస్ చోరీని గుర్తించారు. అతడిని అరెస్ట్ చేసిన పోలీసులు హార్డ్ డిస్క్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఆ హార్డ్ డిస్క్‌లో మహిళకు సంబంధించిన ఫోటోలు ఉండడంతో ఆ సాక్ష్యాలను డిలీట్ చేసే ప్రయత్నంలో చోరీకి పాల్పడాడ్డని తెలిసింది. దీంతో శ్రీనివాస్‌ను పోలీసులు రెండో సారి జైలుకు పంపారు. తొలుత రాజ్‌భవన్‌లో జరిగిన చోరీ కీలక హార్డ్ డిస్క్‌లు, ఫైళ్లు మాయం అయినట్లు- ప్రచారం జరిగింది. అయితే ఫైళ్ల మాయంపై పంజాగుట్ట ఏసీపీ మోహన్ కుమార్ వివరణ ఇచ్చారు. రాజ్ భవన్‌లో పనిచేసే ఓ మహిళ.. తన ఫోటోలను ఐటీ- ఉద్యోగి శ్రీనివాస్ మార్ఫింగ్ చేసినట్లు- తెలిపారు. మహిళ ఫిర్యాదు మేరకు ఈనెల 12న శ్రీనివాస్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామని.. ఈ ఘటన తర్వాత శ్రీనివాస్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారన్నారు. మార్ఫింగ్ చేసిన ఫోటోలు, వీడియోలు ఉన్న హార్డ్ డిస్క్‌ల కోసం శ్రీనివాస్ మళ్ళీ రాజ్ భవన్‌కు 14న వచ్చాడని.. హెల్మెట్ ధరించి హార్డ్ డిస్క్‌లను దొంగలించా డన్నారు. దీనిపై దర్యాప్తు చేసి శ్రీనివాస్‌పై మరో కేసు నమోదు చేశామని.. 15న అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని తెలిపారు. రాజ్ భవన్‌లో ఎలాంటి డాక్యుమెంట్లు-, ఫైల్స్ చోరీ అవ్వలేదని.. రాజ్ భవన్‌లో ఎలాంటి బయట వ్యక్తుల చోరీ జరగలేదని ఏసీపీ మోహన్ కుమార్ స్పష్టం చేశారు.

# చట్టం ముందు అందరూ సమానమే

**కాళేశ్వరం విచారణకు కెసిఆర్ హాజరు కావాలి**

**మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్య**



**పెద్దపల్లి,మే 20 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరు కావాలని,వివరాలు వెల్లడించాలని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నోటీసులు ఇప్పుడే కదా ఇచ్చింది.. ఆయన వెళ్తారనే తాను అనుకుంటు న్నానన్నారు. అయితే చట్టం ముందు అందరూ సమానమేనని ఆయనని చెప్పారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో శ్రీధర్ బాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు విలేకర్లుతో మాట్లాడుతూ.. తప్పు చేయకపోతే భయం ఎందుకు అంటూ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాళేశ్వరంలో తనపై కేసీఆర్ పెట్టిన కేసులు ఎదుర్కొన్నానని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన తప్పేం లేదంటూ కేసును కోర్టు కొట్టేసిందన్నారు. ఎనిమిదేళ్ల పాటు.. ఈ కేసులతో పోరాడానని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. మరోవైపు గత కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్లాది రూపాయలు వెచ్చించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించింది. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు ఈ ప్రాజెక్ట్‌లోని కొన్ని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో దీనిని నాడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రచారాస్త్రంగా మలుచుకొంది. తాము అధికారంలోకి వస్తే.. దీనిపై విచారణ జరిపిస్తామని ప్రకటించింది. ఇక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో జస్టిస్ పిసి ఘోష్ సారథ్యంలో కమిషన్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు- చేసింది.

# కాళేశ్వరంలో అవినీతి వెలికి తీసే పనిలో కమిషన్

**కమిషన్ విచారణకు కెసిఆర్ హాజరుకావాలి**

**ఈటెల బిజెపిలో బిఆర్ఎస్ కోవర్ట్**

**ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఘాటు వ్యాఖ్యలు**




**హైదరాబాద్,మే20 :** రాజకీయ కక్షతో కాదు, కేవలం అవినీతి చెందిన బాధ్యులను వెలికితీసే ఉద్దేశంతోనే కాళేశ్వరంపై విచారణ జరుగుతోందని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయానికి పెద్దపీట వేసే పార్టీ కాంగ్రెస్‌లో వివక్షకు అవకాశం లేదు. వివేక్, వంశీలపై ఎలాంటి వివక్ష లేదని పేర్కొన్నారు.తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జరుగుతున్న వివాదాల నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరంలో తప్పులు జరిగాయనే కారణంతోనే కమిషన్ కొంత సమయం తీసుకుని నివేదిక రూపొందించిందని ఆయన అన్నారు. కాళేశ్వరం విచారణలో కేసీఆర్, ఈటెల, హరీష్ రావులపై ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేయడం ముఖ్యమైన పరిణామంగా అభివర్ణించారు. వారు తప్పు చేయలేదంటే వివరణ ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. కాళేశ్వరంలో తప్పు జరిగిన విషయాన్ని కమిషన్ తేల్చిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌పై తీవ్ర విమర్శలు చేశారు. విచారణ కమిషన్ శీలాన్ని శంకించాల్సిన అవసరం లేదు.. సాంకేతిక సమాచారం కోసం ఆలస్యం జరిగిందని అన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే, శిక్ష తప్పదని.. కేసీఆర్ అమెరికా పారిపోవాలని చూస్తున్నట్టున్నారని వ్యాఖ్యానించారు. అలాంటి పని చేయొద్దని, ప్రభాకర్ రావు వెళ్లినట్టు- మీరు పోకండని హెచ్చరించారు. అలాగే కాళేశ్వరం నీటిని లిఫ్ట్ చేయడానికి కాదు, క్యాష్ లిఫ్టింగ్ చేయడానికే వాడుకున్నారు. తెలంగాణను దొంగల దొడ్డిగా మార్చారు అంటూ మండిపడ్డారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టుల్లో ఒక్క పిల్లర్ అయినా కూలిందా? కానీ కన్నెపల్లె పంపు హౌస్ ఎందుకు మునిగిందని నిలదీశారు.మరోవైపు ఈటెలపై కూడా సంచలన వ్యాఖ్యలు చేస్తూ.. ఈటెలను బీజేపీలోకి కావాలనే పంపించారా కేసీఆర్? బీఆర్ఎస్ లో అక్రమాలు చేసిన తర్వాతే ఆయన పార్టీ మారారన్న అనుమానాలు ఉన్నాయి. ఇప్పుడు సీల్డ్ కవర్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారని వ్యాఖ్యానించారు. అలాగే కిషన్ రెడ్డి లాంటి బానిసలతోనే దేశానికి నష్టం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసారు. దేశానికి ద్రోహం చేస్తున్న వాళ్ల పట్ల బీజేపీకి విధానం లేదని, రాహుల్ గాంధీ మీద మాట్లాడే అర్హత బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. బీజేపీ నేతలు ఎవరైనా దేశ స్వాతంత్రంలో పాల్గొన్నారా..? అంటూ ప్రశ్నించారు. పాకిస్తాన్ కు సమాచారం ఇచ్చిన కేంద్ర మంత్రి దేశ ద్రోహి కాదా.. కిషన్ రెడ్డి నల్లి కుట్ల లెక్క ఉంటాడని ఘాటు వ్యాఖ్యలు చేసారు. బీజేపీ కాదు.. బూతు జనతా పార్టీ, నీఛాతి నీచమైన బాషా.. సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని.బిజెపి పార్టీపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తీవ్ర విమర్శలు చేశారు. బిజెపి అంటే. భారతీయ జనతా పార్టీ కాదని.. అది బూతు జనతా పార్టీ అని మండిపడ్డారు. బిజెపి సోషల్ మీడియా వాళ్లకు సిగ్గు, లజ్జ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీ భవన్ లో అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. 'బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి నల్లికుట్లోడి లాగ కనిపిస్తాడు.. కానీ ఇంత నీచపు సోషల్ మీడియా నడిపిస్తున్నాడు. వాళ్ల మీద కేసు పెడదామంటే ఒక్కరికి కూడా మొహం ఉండదు. నా పాత వీడియోలు తీసుకొచ్చి బుద్ధి లేకుండా ట్రోల్ చేస్తుందని దుయ్యబట్టారు. ప్రపంచంలో మూడు జెండర్స్ ఉన్నాయని.. బిజెపి వాళ్ళు ఏ జెండరో తేల్చుకోవాలని చురకలంటించారు. మీలాంటి బూతు భాష వాడే జాతి.. ఈ భూమి మీద ఎక్కడ లేదని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ధ్వజమెత్తారు.

# మినీ అంగన్‌వాడీల జీతాలు పునరుద్ధరించాలి

మొదటి పేజీ తరువాయి

విమర్శించారు. బీఆర్ఎస్ ఇచ్చిన జీవోను కాపీ కొట్టి రేవంత్ సర్కార్ ప్రచారం చేసుకున్నదని మండిపడ్డారు. మూడు నెలలు మాత్రమే పెంచిన జీతం ఇచ్చి గతేడాది కాలంగా వారిని పాత జీతానికే పని చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. జీతాన్ని రూ.13,650 నుంచి తిరిగి రూ.7,800కి తగ్గించడం దారుణమని, బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమోనని ఎద్దేవా చేశారు. అన్నింటా తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు లేఖ రాశారు. జనవరి 2024 నుంచి 12 నెలలకు పెరిగిన జీతాలు పూర్తి స్థాయిలో చెల్లించాలని డిమాండ్‌చేశారు. అంగన్వాడీ కేంద్రాలుగా మారిన ప్రతీ చోట హెల్పర్లను నియమించాలన్నారు. మే నెల పెరిగిన జీతాలు అందని జిల్లాల్లో తక్షణమే చెల్లించాలన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.గ్రామీణ ప్రాంతాల్లో పని చేస్తున్న మహిళల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. మే నెల జీతాన్ని 8 జిల్లాల్లో మాత్రమే ఇచ్చి మిగతా జిల్లాల వారికి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు ప్రచార సాధనాలు కాదని, వారికి నిజమైన గౌరవం ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మినీ అంగన్వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న మానసిక వేదన, వారి కుటుంబాలు ఎదుర్కొంటు-న్న ఇబ్బందుల గురించి మీ దృష్టికి తీసుకురాదలిచాను. రాష్ట్రవ్యాప్తంగా 3,989 మంది మినీ అంగన్వాడీ కార్యకర్తలున్నారు .వీరంతా మారుమూల గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అత్యంత పేదవర్గాలకు అంకితభావంతో సేవలు అందిస్తున్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను గుర్తించిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 సెప్టెంబర్ 5న వారికి అంగన్వాడీలుగా పదోన్నతి కల్పిస్తూ జీవో జారీ చేసింది. అయితే, ఎన్నికల కోడ్ కారణంగా ఈ ఉత్తర్వులు అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీతక్క.. మహిళా, శిశు సంక్షేమ శాఖా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తూ మొదటి సంతకం చేసిన సంగతి మీకు తెలిసే ఉంటుంది. 2023 డిసెంబర్ 15న ఇదే విషయంపై జీవో కూడా జారీ చేశారు. కానీ, అది గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో. దాన్నే తిరిగి కొత్తగా ప్రచారం కోసం విడుదల చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారు. 2024 జనవరి నుంచి మార్చి వరకు మూడు నెలలు అంగన్వాడీ పే గ్రేడ్‌లో రూ.13,650 జీతం చెల్లించిన ప్రభుత్వం, ఆ తర్వాత మినీ అంగన్వాడీ జీతం రూ.7,800కి తగ్గించి, 2025 ఏప్రిల్ వరకు అదే జీతం చెల్లించింది. ఈ విధంగా, మూడు నెలలు అంగన్వాడీలుగా గుర్తించి, తిరిగి సంవత్సర కాలం మినీ అంగన్వాడీ జీతాలతో పనిచేయించడంతో వీరి కుటుంబాలకు తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురిచేసింది. బహుశా పెంచిన జీతాలను తగ్గించే కొత్త సాంప్రదాయానికి తెర లేపిన రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదేమో! అన్నిట్లో తెలంగాణ రైజింగ్ అని చెబుతూ అంగన్వాడీల జీతాలు తగ్గించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మినీ అంగన్వాడీలు తమ హక్కుల కోసం మంత్రిని, అధికారులను అనేకసార్లు కలిసినా, ప్రభుత్వం స్పందించలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంపై ప్రశ్నించిన తర్వాత, 2025 ఏప్రిల్‌లో మళ్లీ పాత జీవోను తిరిగి విడుదల చేస్తూ, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలుగా గుర్తిస్తున్నామని ప్రచారం చేసుకున్నారు.ఒకే పనికి రెండు సార్లు జీవోలు జారీ చేసి, రాజకీయ ప్రచారం చేసుకోవడం తప్ప, మినీ అంగన్వాడీలకు ఎలాంటి న్యాయం జరగలేదన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పి మరీ మహిళలను మోసం చేశారు. కోటి మంది మహిళలను కోటీ-శ్వరులను చేస్తామని మోసం, రాష్ట్రంలో ప్రతి మహిళకు 2,500 రూపాయలు ఇస్తామని మోసం, మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మారుస్తానని మోసం, లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తామని మోసం, కల్యాణ లక్ష్మితో పాటు- తులం బంగారం ఇస్తామని మోసం, చదువుకునే ఆడపిల్లలకు స్కూటీ-లు ఇస్తానని మోసం, అంగన్వాడీలకు 18,000 నెలసరి జీతం పెంచుతామని మోసం, మినీ అంగన్వాడీలను అంగన్వాడీలను చేస్తామని మోసం. ఇలా కాంగ్రెస్ మహిళలకు చేసిన మోసాల లిస్ట్ రాస్తే చాంతాండంత అవుతుందన్నారు.




# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

## ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ

## సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం



**న్యూఢిల్లీ,మే 20 :** వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరఫున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంత కన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

# ఆపరేషన్ సిందూర్ చిన్ని యుద్ధం మాత్రమే

## పహల్గామ్ పర్యాటకుల ప్రాణాలు కాపాడలేకపోయారు

## కేంద్రాన్ని ఆడిపోసుకున్న మల్లికార్జున ఖర్గే

## ఖర్గే వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత



**న్యూఢిల్లీ,మే20 :** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకుల ప్రాణాలు రక్షించడంతో కేంద్రం పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే విమర్శించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ చిన్న యుద్ధం అని అభివర్ణించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ముందే ప్రధాని నరేంద్రమోడీకి సమాచారం ఉందని ఆరోపించారు. ఆ తర్వాతే ఆయన తన పర్యటనను రద్దు చేసుకున్నారని ఖర్గే మరోసారి అన్నారు. దాడి జరిగే అవకాశం ఉందని ప్రజలకు ముందే ఎందుకు తెలియజేయలేదు అని ప్రశ్నించారు. కర్ణాటకలో జరిగిన సమర్పణే సంకల్ప ర్యాలీలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఏప్రిల్ 17న కాశ్మీర్‌లో పర్యటించి ఉండాల్సింది, కానీ నిఘా వర్గాల సమాచారం మేరకు రద్దు చేసుకున్నారని, దీని గురించి మీకు ముందే తెలుసా..? అని ప్రధానిని ప్రశ్నించారు. దీని గురించి ఎందుకు ప్రజలకు సమాచారం ఇవ్వలేదు, ముందే హెచ్చరించి ఉంటే 26 మంది ప్రాణాలను కాపాడగలిగే వాళ్లం అని అన్నారు. ఇప్పుడు అక్కడక్కడ చిన్న యుద్ధాలు జరుగుతున్నాయి. పాకిస్తాన్ చైనా మద్దతుతో భారతదేశాన్ని తక్కువ అంచనా వేస్తోందని అన్నారు. 26మంది పౌరులు మరణించగా, ప్రధాని మోదీ బీహార్‌లో ర్యాలీ నిర్వహించడంలో బిజీగా ఉన్నారు. రెండు అఖిలపక్ష సమావేశాలు జరిగాయి, ప్రధానమంత్రి కూడా హాజరు కాలేదు. మేము ఆ సమావేశాలకు దూరంగా ఉంటే, మమ్మల్ని దేశద్రోహులుగా పిలుస్తారు. కానీ మోదీ వాటిని సమావేశాలకు రాకుంటే, దానిని దేశభక్తిగా ముద్ర వేస్తారు. ఈ ద్వంద్వ ప్రమాణాలు ఎందుకని ఖర్గే ప్రశ్నించారు. ఖర్గే వ్యాఖ్యలకు బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా తీవ్రంగా స్పందించారు. దేశాన్ని, సాయుధ దళాల ధైర్యాన్ని మోసం చేయడమే అని అన్నారు. 'ఆపరేషన్ సిందూర్ ఒక చిన్న యుద్ధం అని ఖర్గే జీ చెబుతున్నారు. మన సాయుధ దళాలు పాకిస్తాన్‌లోకి ప్రవేశించి

అక్కడ తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై దాడి చేశాయని, 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రాహుల్ గాంధీ, ఖర్గే జీ అర్థం చేసుకోలేకపోతున్నారా? పాకిస్తాన్ 11 వైమానిక స్థావరాలు ధ్వంసం అయ్యాయి, నేడు పాకిస్తాన్ బాధతో ఏడుస్తోందని అన్నారు.

# హైదరాబాద్‌లో మరో అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మే 20 :** నగరంలో మరో అగ్నిప్రమాదం జరిగింది. నగరంలోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఓ భవనం రెండో అంతస్తులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. భారీగా మంటలు ఎగసిపడుతుండటంతో దట్టంగా పొగ కమ్ముకుంది. మంటలు చెలరేగడంతో భవనంలోని నివాసితులు వెంటనే కిందకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఫైరింజన్లతో మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం పాతబస్తీలో భారీ అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో ఒకే కుటు-ంబంలోని 17మంది ప్రాణాలు కోల్పోయారు.

# క్వారీలో రాళ్లుకూలి ఐదుగురు కూలీల దుర్మరణం

**చెన్నై,మే 20 :** తమిళనాడు లోని శివగంగ జిల్లా మల్లకొట్టాయ్ లోని ఓ ప్రైవేట్ రాళ్ల క్వారీలో మంగళవారం అకస్మాత్తుగా రాళ్లు కూలి ఐదుగురు మృతి చెందారు. ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులు మురుగనందం, ఆరుముగం, గణేశన్, ఆండిచామి, తమిళనాడుకు చెందిన వారు కాగా, హర్షిత్ ఒడిసాకు చెందిన వాడు. గాయపడిన వారిని మదురై ఆస్పత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో మృతుల కుటు-ంబాలకు రూ. 4 లక్షల వంతున, గాయపడిన వారికి రూ. లక్ష వంతున తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. శిథిలాల్లో ఇరుక్కున్న మృతదేహాలను పోలీసులు, ఫైర్, సహాయ బృందాలు బయటకు తీశారు.

# వికారాబాద్ ప్రమాదపై సిఎం దిగ్భ్రాంతి

**హైదరాబాద్,మే 20 :** వికారాబాద్ జిల్లా రంగాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స, తక్షణ సహాయక చర్యలను అందించాలని అధికారులను ఆయన ఆదేశించారు. మృతుల కుటు-ంబాలకు ఆయన సానుభూతి తెలియజేశారు. కాగా, వికారాబాద్ జిల్లాలోని పరిగి మండలం రంగాపూర్ సమీపంలో ఇవాళ (మంగళవారం) తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న వారిలో నలుగురు మృతి చెందగా, 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులు పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

# గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుకు ఊరట

## షరతులతో కూడిన బెయిల్ మంజూరు



**బెంగళూరు,మే 20 :** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతోపాటు- తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేక కోర్టు ఇద్దరికీ షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రూ. 2 లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్ ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్షాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించ వద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్ల కూడదని , భవిష్యత్తులో ఇదే తరహాలో నేరాల్లో పాల్గొనవద్దని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ 60 రోజుల్లోగా ఛార్జిషీట్‌ను దాఖలు చేయలేకపోయారు. ఈ నేపథ్యంలో వీరు బెయిల్ కోసం కోర్టును ఆశ్రయించారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు , షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. కన్నడ నటి అయిన రన్యారావును మార్చి 3న డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇం-టె-లిజెన్స్ అధికారులు అరెస్టు చేశారు. విమానాశ్రయంలో ఆమెను అదుపు లోకి తీసుకుని రూ. 12.56 కోట్ల విలువైన 14.2 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇదే కేసులో తరుణ్‌రాజ్, సాహిల్ సకారియా జైన్‌లను అరెస్టు చేశారు. ప్రస్తుతం ఈ ముగ్గురు బెంగళూరు లోని పరప్పన అగ్రహార కేంద్ర జైలులో ఉన్నారు. ఇదిలా ఉండగా, కేంద్రం ముగ్గురిపై ఏప్రిల్ 22న కొఫిపోసా చట్టాన్ని ప్రయోగించింది. బెయిల్ లేకుండా దాదాపు సంవత్సరం పాటు- నిందితులను నిర్బంధించడానికి ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఇటీ-వల రన్యా తల్లి చట్టం కింద ఆమెను నిర్బంధించడాన్ని సవాలు చేస్తూ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై అభ్యంతరాలు దాఖలు చేయాలని కేంద్రాన్ని కోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణ జూన్ 3 వ తేదీకి వాయిదా పడింది.

# ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల

**విశాఖపట్టణం,మే 20 :** ఏపీ ఐసెట్ 2025 ఫలితాలు విడుదల అయ్యాయి. ఐసెట్ ఫలితాలు ఏయూ వీసీ ప్రొ.రాజశేఖర్ విడుదల చేశారు. ఏపీ ఐసెట్‌లో 95.86 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. విశాఖకు చెందిన మనోజ్ మేకా ఫస్ట్ ర్యాంక్ సాధించాడు. సందీప్ రెడ్డి, కృష్ణ సాయిలకు వరుసగా ద్వితీయ, తృతీయ ర్యాంకులు దక్కాయి. ఫలితాలను వెబ్ సైట్‌లో చెక్ చేసుకోవచ్చు. అలానే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో ఫలితాలు పొందవచ్చు. ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. 'ఏపీ ఐసెట్ 2025లో అర్హత సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు. ఫలితాలు వాట్సాప్ గవర్నెన్స్ నంబర్ 9552300009లో అందుబాటు-లో ఉన్నాయి. 34,131 మంది విద్యార్థులలో 32,719 మంది విద్యార్థులు అర్హత సాధించారు (95.86శాతం )మీ ఉజ్వల విద్యా భవిష్యత్తుకు నా శుభాకాంక్షలు' అని నారా లోకేశ్ ట్వీట్ చేశారు.

# విదేశాంగ విధానంపై ప్రపంచ దేశాలకు వివరణ

## బృందంలో తనను ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు

## ప్రధాని మోడీకి కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ లేఖ



**న్యూఢిల్లీ,మే 20 :** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత విదేశాంగ విధానాన్ని ప్రపంచ దేశాలకు వివరించేందుకు తనను ఎంపిక చేయడంపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ లేఖ రాశారు. భారత్‌కు ప్రాతినిధ్యం వహించే బాధ్యతను తనపై విశ్వాసంతో అప్పగించినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. తన తార్కిక, భాషా పటిమకు అనుగుణంగా ప్రధాని మోదీ ఎంపిక ఉందని వ్యాఖ్యానించారు. విమర్శకులను తికమక పెట్టేలా ఉన్న ప్రధాని నిర్ణయం అత్యున్నత పాలనా ప్రమాణాలకు అనుగుణంగా ఉందనీ కితాబునిచ్చారు.దేశాన్ని బలోపేతం చేసేందుకు అన్ని వర్గాల వారిని కలుపుకుని వెళ్లాలన్న కృతనిశ్చయం ప్రధాని నిర్ణయంలో ప్రతిఫలిస్తోందని వ్యాఖ్యానించారు. సంక్లిష్ట ఆంగ్ల భాషలో లేఖ రాసిన శశి థరూర్.. ప్రస్తుత పరిస్థితులను ప్రతిఫలించేలా పదజాలాన్ని ఎంచుకున్నట్టు- వివరించారు. మిలిటరీ చర్యల తర్వాత భారత్ వ్యూహాత్మక అవసరాలను ప్రపంచ వేదికలపై వివరించేందుకు తనను, ఇతర ఎంపీలను మోదీ ఎంపిక చేశారని అన్నారు. స్వతంత్ర అభిప్రాయాలున్న వ్యక్తులకు ప్రాధాన్యం ఉంటుందన్న రాజకీయ సంకేతం కూడా ఇందులో ఇమిడి ఉందని తెలిపారు. దౌత్యపరంగానూ ఇది తగిన చర్యని అభిప్రాయపడ్డారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన చర్యకు అదే స్థాయిలో సంక్లిష్ట భాషతో జవాబిచ్చానని శశిథరూర్ అన్నారు. భారత్ ఉద్దేశాలు, ఆందోళనను ప్రపంచ దేశాలు అర్థం చేసుకునేలా తన దౌత్య పరిజ్ఞానం, భాషా నైపుణ్యాలతో వెల్లడిస్తానని అన్నారు. వివిధ దేశాల వారికి చేరేలా భారత వాణిని తగిన రీతుల్లో వినిపిస్తానని మాటిచ్చారు. ఈ మిషన్ ఫలితం ఎలా ఉన్నప్పటికీ భారతదేశ ప్రయోజనాల కోసం కట్టు-బడి ఉంటానని తెలిపారు. ఆంగ్ల భాషపై ఇంగ్లీష్ సాహిత్యవేత్తలతో సమానమైన పట్టున్న ఎంపీ శశి థరూర్ రాసిన ఈ లేఖ ప్రస్తుతం నెట్టింట పెద్ద చర్చకే దారి తీసింది. లేఖలోని పదజాలం, భావాల లోతు, అందులోని నిగూఢార్థాలను మెదడుకు ఎక్కించుకునేందుకు జనాలు విశ్వప్రయత్నం చేస్తున్నారు. తాము డిక్షనరీలు ముందేసుకుని కూర్చొని లేఖను చదువుతున్నామని కొందరు సెటైర్లు సైతం పేల్చారు.

# పెంచిన మెట్రో ఛార్జీల్లో స్వల్పంగా తగ్గింపు



**హైదరాబాద్,మే 20 :** నగర వాసులకు హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ గుడ్ న్యూస్ చెప్పింది. ఇటీవల మెట్రో చార్జీలను భారీగా పెంచిన యాజమాన్యం కాస్త దిగొచ్చింది. తాజాగా మెట్రో రైలు సంస్థ టికెట్ ధరలను సవరించింది. మంగళవారం మెట్రో చార్జీలను తగ్గిస్తున్నట్లు- ప్రకటించింది. పెంచిన ధరలపై 10 శాతం చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తగ్గించిన టికెట్ ధరలను మే 24వ తేదీ నుండి అమలులోకి తీసుకురానున్నట్టు- వెల్లడించింది. కాగా, ఇటీ-వల కనిష్టంగా ఉన్న రూ.10 టికెట్ ధరను 12 రూపాయలకు పెంచింది. గరిష్టంగా ఉన్న 60 రూపాయల టికెట్ ధరను 75 రూపాయలకు పెంచిన సంగతి తెలిసిందే.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా...
మంగళవారం
20 మే 2025


# యూపీఎస్సీ ప్రిలిమినరీకి ఏర్పాట్లు చేయండి

## జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** ఈ నెల మే 25న జరగనున్న యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 సంబంధించిన పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 నిర్వహణపై డిఆర్ఓ నరసింహులుతో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరీక్షలకు 13 సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందనీ 5261 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. పకడ్బందీగా ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాలని సూచించారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ 2025 పరీక్షలు ఉదయం, మధ్యాహ్నం జరుగుతాయని తెలిపారు. 2 సెషన్స్ ఉ. 9.30 నుండి ఉ 11.30, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 4.30 వరకు పరీక్షలుంటాయని తెలిపారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఎలక్ట్రానిక్ వాచ్ లు, వైర్లెస్ హెడ్ సెట్స్, తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతి ఉండదని , పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ బందోబస్తు ఏర్పాటు, ఆర్టీసి బస్సు సౌకర్యం, విద్యుత్ అంతరాయం లేకుండా సంబందిత శాఖల అధికారులు చూడాలని, తాగు నీరు, టాయిలెట్స్ సక్రమంగా ఉండాలని, అభ్యర్థుల సౌకర్యార్ధం సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునే విధంగా ఆర్టిసి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామ్మోహన్, అడిషనల్ ఎస్పీ, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్, డిఎంఅండ్ హెచ్ ఓ, డ్వామా పిడి, అధికారులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌ను కలిసిన నాయకులు

**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయాలని, నిరంతరం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలపై పోరాడాలి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకులకు సూచించారు. గున్ముకుల మాజీ ఎంపీటీసీ గౌని శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గవి నోళ్ల శ్రీనివాస్ కేటీఆర్ ను కలిసి పలు విషయాలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీనికి కేటీర్ స్పందిస్తూ ప్రభుత్వం పైన వత్తిడి తెచ్చి అభివృద్ధి జరిగేలా పోరాటం చేయాలని చెప్పారు. అదే విధంగా వడ్ల బోనస్ లేదని, ఆరు గ్యారంటీ ల అమలు లేదని, తులం బంగారం ఇవ్వలేదన్నారు. రైతు రుణమాఫీ సగం అయిందని, రైతు బందు ఇవ్వడం లేదని గౌని శ్రీనివాస్ కేటీర్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గౌని శ్రీనివాస్, దవినుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.





# అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయండి

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పరిధిలోని జీవకోన, రాజీవ్ గాంధీ కాలనీ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య పనులను ఇంజినీరింగ్, హెల్త్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవకోన వంటి ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన అన్ని అభివృద్ధి పనులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలని, ఎక్కడా చెత్త కుప్పలు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. డ్రెయినేజీ కాలువలు శుభ్రం చేయాలని ఆదేశించారు. చెత్త తొలగించడం, కాలువలు శుభ్రం చేయడం వంటివి ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట ఎస్.ఈ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్ గోమతి, తుడా ఈఈ రవీంద్ర, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారి రవి, తదితరులు ఉన్నారు.

# దేవాలయ ఆదాయం లెక్కింపు



**నేటిసాక్షి, మిర్యాలగూడ:** నియోజకవర్గ పరిధిలోని దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి మూడు రోజుల జాతరలో భాగంగా మంగళవారం ఆలయ ఆదాయం లెక్కింపులో నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి గుజ్జల కొండల్ రెడ్డి, ఆలయ చైర్మన్ ధీరావత్ దశ్రు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ ఆదాయాన్ని డివిజన్ పరిశీలకులు పి.కొండల్ పర్యవేక్షణలో లెక్కించగా అన్ని విధాలుగా రూ. మొత్తం రూ.7లక్షల, 6వేల, 392 ఆదాయం వచ్చినట్టు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జనార్ధన్ నాయక్, మాజీ చైర్మన్ పాచ్చు నాయక్, మాజీ చైర్మన్ భాషా నాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్, పంచాయతీ కార్యదర్శి విజయ్, ఆలయ పూజారి వెంకటేశ్వర్లు, రామ్మోహన్ నాయక్, లింగ నాయక్, మహంకాళి రాజేష్, సురేష్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడు ప్రారంభం



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల):** చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని రఘునాథ్ రిసార్ట్స్ లో తెలుగు దేశం పార్టీ కార్యాలయ ఆవరణలో మిని మహానాడు ప్రారంభించారు. ఎమ్మెల్యే పులివర్తి నాని అధ్యక్షతన పార్టీ జెండాను ఆవిష్కరించి మాజీ ముఖ్యమంత్రి దివాంగత నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిన్చరు. అనంతరం మినీ మహానాడు కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముందుగా నియోజకవర్గంలోని మృతి చెందిన టిడిపి నాయకులకు నివాళులు అర్పించారు. ప్రతి ఐదేళ్లకోసారి నిర్వహిస్తున్న మహానాడులో భాగంగా నియోజకవర్గంలో మినీ మహానాడు నిర్వహించడం ఆనవాయతిక వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ నెల 27, 28, 29 తేదీలలో కడపలో నిర్వహించే మహానాడు సభను విజయవంతం చేయలని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి నియోజకవర్గ%శీ%లో తెలుగుదేశం గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. టిడిపికి కార్యకర్తలే బలం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన పది నెలల కాలంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాలలో పార్టీలకు అతీతంగా సుమారు 70 కోట్ల నుండి 80 కోట్ల రూపాయల అభివృద్ధిని చేసి చూపామన్నారు. నియోజకవర్గంలోని పలు ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తున్నామని, అంతేకాకుండా చంద్రగిరి నియోజకవర్గంలో చిన్నచిన్న కుటీర పరిశ్రమలు, పెద్ద పరిశ్రమలు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో నిరుద్యోగ తీవ్రత అధికంగా ఉండేదని ఆరోపించారు. నియోజక వర్గంలోని యువతీ యువకులకు,మహిళలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు చేపట్టామన్నారు. చెవిరెడ్డి 10 సంవత్సరాల పాలనలో చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి 25 సంవత్సరాలు వెనక్కి వెళ్ళిందన్నారు. నేను ఏనాడూ అవినీతికి అక్రమాలకు పాల్పడునని... మీలో ఒకటిగానే ఉంటానని చెవిరెడ్డి మనలో విభేదాలు తేవడానికి ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గంలోని ఇసుక, ఎర్రమట్టి, మఠం భూములు ద్వారా వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారని తెలిపా.రు తెలుగుదేశం పార్టీ ఎదుగుదలను చూసి ఓర్వలేక కొంతమంది వైసిపి నాయకులు టిడిపి నాయకులతో కుమ్మక్కై పార్టీని భ్రష్టు పట్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు కొనుగోలు చేయొద్దు




**నేటి సాక్షి,వేమనపల్లి:** ఖరీఫ్‌కు సన్నద్ధమయ్యే రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేయొద్దని ఏఓ వీరన్న అన్నారు. మంగళవారం రైతులు పంట మార్పిడి, నకిలీ విత్తనాలు, ఆయిల్ పామ్ సాగు, ముందుగా నాట్లు వేసుకోవడం వితుకోవడం,ఫార్మర్స్ రిజిస్ట్రీ వాటి గురించి అవగాహన కల్పించారు. నిషేధిత పత్తి విత్తనాలను రైతులు కొనుగోలు చేయొద్దని, లైసెన్స్ కలిగిన అధికృత డీలర్ల వద్దనే విత్తనాలను కొనుగోలు చేసి రసీదు పొంది పంట కాలం పూర్తయ్యే వరకు రసీదును భద్రపరచుకోవాలని సూచించారు. పంట కాలం ఆలస్యం అవుతున్నందున ముందస్తుగా సరైన సమయంలో పత్తి విత్తనాలను విత్తుకోవాలని, నారుమడులను నెలరోజుల ముందుగా వేసుకోవాలనీ సూచించారు. అదే విధంగా నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలన్నారు. వేసిన పంట వేస్తూ భూసారాన్ని నాశనం చేయొద్దని పంట మార్పిడి చేసుకోవాలని దాని వల్ల భూసారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫార్మర్స్ రిజిస్ట్రీలో అందరు కూడా తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రుక్సార్ సుల్తానా,హెప్జిబా, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి



**నేటిసాక్షి, పెగడపల్లి (కె గంగాధర్):** మండలంలోని రాజరాంపల్లి గ్రామంలో హనుమాన్ జయంతిలో భాగంగా హనుమాన్ శోభయాత్రను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శోభయాత్రలో దీక్ష పరులు, గ్రామ ప్రజలు హనుమాన్ నామస్మరణతో ముందుకు సాగారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ నాగుల రాజశేఖర్ గౌడ్, మిట్టపల్లి రాజేందర్ రెడ్డి, భూపతి రాములు, సాయిని రవీందర్, ఇటిక్యాల కిరణ్ కుమార్, కోరే కనకయ్య, సాయిరాం, మహేందర్, లక్ష్మణ్ నాయక్, అమరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రూ.5 వేల ఆర్థిక సహాయం



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని స్థానిక 7వ వార్డులో నివాసం ఉంటున్న కాంగ్రెస్ నాయకులు యూసఫ్ కుమారుడు గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. సమాచారం తెలుసుకున్న మాజీ 7వ వార్డు మెంబర్ పేరి రామకృష్ణారెడ్డి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఆయన వెంట మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు పోలిమోని రామకృష్ణ, జి. మల్లేష్, జనార్ధన్ గౌడ్, పి రఘు, జి.కుర్మయ్య, జి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతం చేద్దాం

**నేటిసాక్షి, చిత్తూరు:** ఈ నెల 22న చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరుగనున్న మినీ మహానాడు సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రకటనలో కోరారు. ఈ నెల 27, 28, 29 తేదీలలో కడప వేదికగా జరుగనున్న మహానాడు నేపథ్యంలో దీనికి సన్నాహకంగా చిత్తూరు జిల్లా పార్లమెంటు కమిటీ నేతృత్వంలో జరిగే మినీ మహానాడుకు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు హాజరుకానున్నారని తెలిపారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చిత్తూరు పార్లమెంటులో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయానికి అనుగుణంగా పనిచేయడమే తన లక్ష్యమన్నారు.

# కమాండ్ కంట్రోల్ కెమెరాలను పరిశీలన



**నేటి సాక్షి,నారాయణపేట:** నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కమాండ్ కంట్రోల్ లోని సీసీ కెమెరాలను డిఎస్పి నల్లపు లింగయ్య పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ పోలీసులు నిరంతరం సీసీ కెమెరాలను పరిశీలిస్తూ జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, రోడ్డు ప్రమాదాలు, అల్లర్లు జరిగిన వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతిరోజు ఐటి కోర్ టీమ్ మానిటరింగ్ తో సిసి కెమెరాలను టెక్నీషియన్లతో ఎప్పటికప్పుడు సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసే విధంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ సీసీ కెమెరాలుడడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని, అసాంఘిక కార్యక్రమాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని, నేరాల నివారించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు కూడా స్వచ్ఛందంగా గ్రామాలు, కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ కోరారు. ఇందులో ఎస్బి ఎస్ఐ నరేష్, ఐటి కోర్ పిసి శ్రీనివాసులు, కమాండ్ కంట్రోల్ టీం పాల్గొన్నారు.

# మండల వైస్ చైర్మన్‌గా భూక్య తిరుపతి

**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** జాతీయ మానవ హక్కుల కమిటీ మండల వైస్ చైర్మన్‌గా చందుర్తి మండలానికి చెందిన భూక్య తిరుపతి నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర చైర్మన్ బద్దిపడగా శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా చైర్మన్ మిట్టపల్లి శ్రీనివాసరెడ్డి కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మండల వైస్ చైర్మన్గా భూక్య తిరుపతి నాయక్ నియమిస్తున్నట్లు తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు తిరుపతి నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఎములాడ టూ ముంబై ఏసీ స్లీపర్ బస్సు షురూ!

- ప్రజల అభీష్టం మేరకే లహరి ఏసి స్లీపర్ బస్సు సర్వీసు..
- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్..
- బస్సు సర్వీసులను ప్రారంభించిన మంత్రి పొన్నం, విప్ ఆది..



**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ (కోక్కుల వంశీ):** ప్రజల అభీష్టం మేరకు ముంబై కు లహరి స్లీపర్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే రెండు ఏసీ బస్సులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝతో కలిసి పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజల అభీష్టం మేరకు మే 20 నుంచి వేములవాడ నుండి ముంబై వెళ్ళెందుకు ఏసీ స్లిపర్ బస్సు లహరి సర్వీసులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు వేములవాడ నుండి బయలు దేరి



తెల్లారి ఉదయం 4.45 గంటలకు ముంబైకు చేరుకుంటుందని, అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ముంబై నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వేములవాడ చేరుకుంటుందని తెలిపారు. వేములవాడ నుంచి ముంబైకు పెద్దలకు స్లీపర్ బెర్త్ కు 2 వేలు, సీటు 1500 రూపాయలు, పిల్లలకు బెర్త్ 1600, సీట్ 1230 రూపాయలు టికెట్ ఉంటుందని పట్టణ వాసులు ఈ సర్వీసును వినియోగించుకోవాలని కోరారు. ముంబై లో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణంకి ఇబ్బంది కలగవద్దని అక్కడి ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభించామని తెలిపారు. ఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారనీ రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వంలో మహిళలకు మహా లక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణంతో పాటు ఈపథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్ లకు, సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నామని, ఆర్టీసీలో కొత్త నియామకాలు, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు మంత్రి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రాజన్న స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బస్సు ప్రారంభించిన అనంతరం ఆలయ ప్రాంగణం నుండి వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వరకు అదే బస్సులో ప్రయాణించీ ముంబై వెళ్ళే ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి మహేష్ బి.గీతే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ రీజనల్ మేనేజర్లు, డిపో మేనేజర్లు, ప్రజలు, ప్రయాణికులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ జీలుగ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలి

మరికల్ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి పరుశురాం



**నేటి సాక్షి,నారాయణపేట:** మరికల్ మండల పరిధిలోని పల్లె గడ్డ గ్రామ రైతులు జిలుగా విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని మరికల్ మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి పరుశురాం కోరారు. మంగళవారం మరికల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆగ్రో రైతు సేవ కేంద్రం మరికల్లో ఉదయం 10: 30 గంటలకు 50శాతం సబ్సిడీ పై జీలుగా (పచ్చి రొట్టె పైరు) విత్తనాల పంపిణీ జరుగుతుందని, మరికల్ క్లస్టర్ కి మొదటి విడతలో 15 క్వింటాలు వచ్చాయని తెలిపారు. విత్తనాలు కావల్సిన రైతులు మీ సంబంధిత ఏఈవోను సంప్రదించి పర్మిట్ జెనరేట్ చేసుకోనీ ఆగ్రో రైతు సేవ కేంద్రం మరికల్ లో జీలుగా విత్తనాలు తీసుకోవాలన్నారు. రైతులు వారి వెంట పట్టదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ జిరాక్స్ లను తీసుకురావాలన్నారు. 30 కిలోల బ్యాగ్ 2137.5 రూపాయలు ఉంటుందన్నారు. 30 కిలోల బ్యాగ్ 2.5 ఎకరాలకు సరిపోతుందన్నారు.

## ఎన్టీఆర్ జయంతి



**నేటి సాక్షి, గద్వాల్ (రమేష్):** టీడీపీ వ్యస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆపార్టీ శ్రేణులు సేవ కార్యక్రమాలు నిర్వహించారు. మంగళవారం గద్వాల్ నియోజకవర్గంలో ఎన్టీఆర్ ఫ్యాన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరు ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు 300 మందికి పైగా అన్నదానం నిర్వహించారు. 200 మంది రోగులకు పండ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. పలువురు ఎన్టీఆర్ సభ్యులు, రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. పి.ఇందిరా సూపరింటెండెంట్ నవీన్ క్రాంతి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ వీరేష్ సుభాన్, టౌన్ ప్రెసిడెంట్ రమేష్, నవీన్, ఈశ్వర్, పరుష దిలీప్, పరశురాముడు, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగ విత్తనాలు



**నేటి సాక్షి, నారాయణపేట:** 2025 వానాకాలానికి గాను జీలుగ విత్తనాలు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ధన్వాడలో అందుబాటులో ఉన్నాయని కొండాపూర్ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి భరద్వాజ్ తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీలుగు విత్తనాలు 30 కిలోల బస్తా 4275 రూపాయలు, ఇందులో సబ్సిడీ 50శాతం సబ్సిడి పోను రైతు 2138 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. 30 కిలోల బస్తా రెండున్నర ఎకరాలకు సరిపోతుంది. రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకువచ్చి జీలుగ విత్తనాలు తీసుకోవాలన్నారు.

## ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయండి

సీఎంకు నర్సింగారావు వినతి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి):** కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరుట్ల పట్టణంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని విన్నవించారు. కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి):** స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం వాసవి కళ్యాణ భవనంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ (కరీంనగర్) డాక్టర్లు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి పైగా స్థానిక ప్రజలకు ఉచితంగా బీపీ, ఈసిజీ, షుగర్ పరీక్షలు, గుండె స్కానింగ్ (2డీఈకో) వంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ శిబిరం ద్వారా ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన పెరగడమే కాకుండా వారికి అవసరమైన ఆరోగ్య సలహాలు కూడా ఇచ్చారు. ప్రజల స్పందన విశేషంగా ఉండటంతో ఇలాంటి మరిన్ని ఆరోగ్య శిబిరాలను భవిష్యత్తులో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ డివిజనల్ మేనేజర్ సీవీ చారి, సీనియర్ సేల్స్ మేనేజర్ పర్వతి సురేందర్, ఫార్చ్యూన్ మెడికేర్ హాస్పిటల్ మేనేజర్ గజవెల్లి గణేష్, నిర్వాహకులు స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ స్పెషలిస్ట్ మంచాల జగన్, మోటూరి రాజు,కటకం వంశీ కృష్ణ, ఫార్చ్యాన్ మెడికేర్ హాస్పిటల్ వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.





## సమాజ్ వాది పార్టీలో ముజాహిద్ చేరిక

తెలంగాణ స్టేట్ సెక్రటరీగా నియామకం

**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి):** కోరుట్లలో ప్రముఖ సామాజిక కార్యకర్త ముహమ్మద్ ముజాహిద్ సమాజ్‌వాదీ పార్టీలో అధికారికంగా చేరారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. సింహాద్రి సమక్షంలో పార్టీ కండువా కప్పి నియామక పత్రాన్ని అందజేస్తూ ఆహ్వానించారు. ఆయనను పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ముజాహిద్ మాట్లాడుతూ ఇది కేవలం ఒక పదవి కాదు, ఒక ఉద్యమం ప్రారంభమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, మైనారిటీ హక్కుల కోసం తన పోరాటాన్ని రాజకీయ వేదికపై కొనసాగించేందుకు సమాజ్‌వాదీ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. అఖిలేష్ యాదవ్ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం చేసిన ఆయన విద్య, నిజాయితీ, ప్రజల పట్ల నిబద్ధత స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ముస్లింలు, దళితులు, పేదలు, యువత ఇవాళ రాజకీయాల వల్ల మోసపోతున్న పరిస్థితిని ఆయన తీవ్రంగా విమర్శించారు. మైనారిటీలకు స్వరాజ్యం వచ్చినా, స్వాభిమానం రాలేదని వేదన వ్యక్తం చేశారు.

## 488 రోజులుగా అన్నదానం




**నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ(కోక్కుల వంశీ ):** మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1488 రోజులుగా నిర్విరమంగా కొనసాగుతోంది. మంగళవారం లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ మంగళవారం అన్నదాతలుగా డాక్టర్ రైకనపాట సాయికిరణ్ వేదశ్రీ దంపతులు, రైకనపాట శ్రీనివాస్ దేవలక్ష్మి దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహాలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, ప్రతాప నటరాజు, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రాజన్నను మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దర్శనానంతరం అర్చకులు వారిని తీర్థ ప్రసాదాలు అందజేయగా.. ఈవో వినోద్ శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదాలు అందజేశారు.

- నేటి సాక్షి ప్రతినిధి, వేములవాడ ( కోక్కుల వంశీ )



నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలుగా..
బుధవారం
21 మే 2025




# నరేంద్ర మోడీ స్టేడియంలో ఫైనల్

## ఐపీఎల్ 2025 ఫైనల్ వేదిక ఖరారు

**అహ్మదాబాద్:** ఐపీఎల్ 2025 లీగ్ స్టేజ్ దాదాపు ముగియవచ్చింది. మూడు జట్లు ప్లే ఆఫ్స్ చేరగా, మరో స్థానం కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్పోటీ పడుతున్నాయి. ఈ సమయంలో ఐపీఎల్ ఫైనల్ కు సంబంధించి కీలక అప్‌డేట్ వచ్చింది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌కు వేదికగా మారింది. జూన్ 3న జరగనున్న ఐపీఎల్ 2025 ఫైనల్ మ్యాచ్‌ను అహ్మదాబాద్ మోదీ మోదీ స్టేడియంలో నిర్వహించనున్నారు. బీసీసీఐ మంగళవారం సుదీర్ఘంగా సమావేశం అయిన తర్వాత ఈ నిర్ణయం తీసుకుంది. చండీగఢ్ ముల్లాన్ పూర్ స్టేడియంలో ఈ ఐపీఎల్ మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్ జరుగుతాయి. ఐపీఎల్ 2025 మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ మే 29న జరగనుంది. అయితే బెంగళూరులో భారీ వర్షాల కారణంగా వేదికను మార్చారు. మే 29న క్వాలిఫయర్ 1, మే 30న ఎలిమినేటర్ మ్యాచ్‌లకు ముల్లాన్‌పూర్ స్టేడియం వేదికగా మారింది. జూన్ 1న క్వాలిఫయర్ 2, జూన్ 3న జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లకు మోదీ స్టేడియం వేదికగా మారింది. ఇటీవల ఐపీఎల్ తిరిగి ప్రారంభించిన తర్వాత మొత్తం 17 మ్యాచ్‌లు జరుగుతాయి. వర్షం కారణంగా మే 23న సన్‌రైజర్స్, ఆర్సీబీల మధ్య బెంగళూరు మ్యాచ్‌ను లక్నోకు మార్చారు. మే 27న ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్లు జట్లు లక్నో వేదికగా తలపడనున్నాయి. దాంతో SRH మ్యాచ్‌ను లక్నో వేదికకు తరలించారు. మే 8వ తేదీన భారత్, పాక్ మధ్య ఉద్రిక్తతల కారణంగా ధర్మశాలలో మధ్యలోనే నిలిపివేసిన మ్యాచ్‌ను మే 24న నిర్వహించనున్నారు. జైపూర్ వేదికగా పంజాబ్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయని బీసీసీఐ ఇటీవల ప్రకటించింది. దేశంలో వర్షాకాలం ప్రారంభం అవుతున్నందున, మ్యాచ్ నిర్వహణకు అనుకూల వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ ఐపీఎల్ వేదికలను ఎంపిక చేస్తోంది. అందువల్ల ఫైనల్ మ్యాచ్ నిర్వహణకు అహ్మదాబాద్ లోని మోదీ స్టేడియాన్ని వేదికగా ఎంపిక చేసినట్లు సమాచారం. దక్షిణాదిన హైదరాబాద్, బెంగళూరు, చెన్నైలలో ఐపీఎల్ ఫైనల్ నిర్వహించే అవకాశం లేదు. నైరుతి రుతుపవనాలు ఒకట్రెండు రోజుల్లో కేరళను తాకనున్నాయి. అనంతరం నాలుగైదు రోజులలో ఆంధ్రప్రదేశ్‌ను తాకనున్నాయి. ఆపై తెలంగాణలో సైతం రుతుపవనాలు వ్యాపించనున్నాయి.



# చరిత్ర సృష్టించిన యూఏఈ

## తొలి టీ20లో బంగ్లాదేశ్ పై విజయం

మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ యూఏఈలో పర్యటిస్తోంది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలిచింది. కానీ రెండో టీ20లో ఆతిథ్య జట్టు యూఏఈ అద్భుతంగా పునరాగమనం చేసి చరిత్ర సృష్టించింది. వారు బంగ్లాదేశ్‌ను 2 వికెట్ల తేడాతో ఓడించి అత్యధిక స్కోరు సాధించారు. బంగ్లాదేశ్‌పై టీ20లో యూఏఈకి ఇది తొలి విజయం అని తెలిసిందే. ఇది మాత్రమే కాకుండా యూఏఈ 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టీ20ల్లో యూఏఈకి ఇదే అతిపెద్ద పరుగుల వేట. యూఏఈ ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా చేయలేదు. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అటువంటి పరిస్థితిలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ తరఫున తంజిద్ హసన్ అత్యధికంగా 59 పరుగులు చేశాడు. యూఏఈ తరఫున మహ్మద్ జవాదుల్లా అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు. 206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే ఈ మ్యాచ్‌లో యూఏఈ ఓపెనర్ మహ్మద్ వసీం తన జట్టు తరఫున కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. మహ్మద్ వసీం 42 బంతులు ఎదుర్కొని 82 పరుగులు చేశాడు. 195.24 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. వసీం తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. జోహెబ్ ఖాన్ కూడా 38 పరుగులు చేసి తన కెప్టెన్‌కు మద్దతు ఇచ్చాడు. చివరి ఓవర్లో యూఏఈ విజయానికి 12 పరుగులు అవసరం కాగా.. ఈ లక్ష్యాన్ని యూఏఈ కేవలం 19.5 ఓవర్లలోనే చేరుకుంది. యూఏఈ ఒక బంతి మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచింది. మ్యాచ్ గెలిచిన తర్వాత యూఏఈ ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. బంగ్లాదేశ్ తరఫున షోరిఫుల్ ఇస్లాం, నహిద్ రాణా, రిషాద్ హుస్సేన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి,నిర్ణయాత్మక మ్యాచ్ మే 21న షార్జాలో జరగనుంది.



# దిగ్వేష్ రాఠీకి జరిమానా.. నిషేధం!

**లక్నో:** ఇకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన IPL 2025 61వ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, దిగ్వేశ్ సింగ్ రాఠీ మధ్య వివాదం నెలకొంది. ఇద్దరు ఆటగాళ్లు నోటికి పని చెప్పారు. అంపైర్లు, జట్ల తోటి ఆటగాళ్ళు వారిని ఆపకపోతే పరిస్థితి ఇంకా దిగజారేది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ 8వ ఓవర్ మూడవ బంతికి సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మను ఔట్ చేశాడు. తర్వాత తన నోట్‌బుక్ సెలబ్రేషన్ చేయడంతో గొడవ మొదలైంది. పేపర్లో రాసిపెట్టాను, ఇక నువ్వు వెళ్లిపో అన్నట్లు బౌలర్ దిగ్వేష్ చేసిన చర్యతో అభిషేక్ శర్మకు కోపం వచ్చింది. దాంతో ఇరువురి మధ్య హీటింగ్ వాగ్వాదం జరిగింది. అయితే ఇద్దరు ఆటగాళ్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడంతో బీసీసీఐ చర్యలు చేపట్టింది. దిగ్వేశ్‌కు ఇంతకు ముందు ఎవరికీ ఇవ్వని విధంగా శిక్ష విధించి షాకిచ్చింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇకానా క్రికెట్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ నియమావళిని ఉల్లంఘించాడు. అందుకుగానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించాం" అని తెలిపింది. ఓ మ్యాచ్ సైతం నిషేధం విధించింది. 2025లో 2.5వ చాప్టర్ కింద బౌలర్ దిగ్వేశ్ రాఠీ చేసిన మూడవ లెవెల్ 1 నేరం. అతను 2 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. ఇంతకు ముందు 3 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. 01 ఏప్రిల్, 2025న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక డిమెరిట్ పాయింట్, 04 ఏప్రిల్, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డిమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. ఒకే సీజన్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఖాతాలో 5 డిమెరిట్ పాయింట్లు ఉన్నాయి. దాంతో లక్నో స్పిన్నర్ దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. దిగ్వేశ్ రాఠీ లక్నో సూపర్ జెయింట్స్ ఆడనున్న నెక్ట్స్ మ్యాచ్‌లో అందుబాటులో ఉండడు. LSG తరువాతి మ్యాచ్ మే 22, 2025న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. ఓ మ్యాచ్ నిషేధం కారణంగా దిగ్వేష్ ఆ మ్యాచ్ ఆడటం కుదరదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మపై కూడా చర్యలు తీసుకున్నారు. IPL నియమావళిని ఉల్లంఘించినందుకు అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. ఈ సీజన్‌లో 2.6వ చాప్టర్ కింద ఇది అభిషేక్ శర్మకు మొదటి లెవెల్ 1 తప్పిదం. దాంతో అతడి ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్ పడింది. లక్నోతో జరిగిన మ్యాచులో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. మరోవైపు SRH విజయంతో లక్నో ప్లే ఆఫ్ అవకాశాలకు గండి కొట్టింది. దాంతో తాను ఇంటిదారి పడుతూ, అటు పంత్ సారథ్యంలోని లక్నోను సైతం లీగ్ స్టేజీకే పరిమితం చేసింది.

# లక్నోను ఎలిమినేట్ చేసిన సన్ రైజర్స్



**లక్నో :** సన్ రైజర్స్ హైదరాబాద్.. లక్నో సూపర్ జెయింట్స్ కొంపముంచింది. తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో బరిలోకి దిగిన లక్నోను అదును చూసి దెబ్బ కొటింది. లక్నోలోని ఏకనా స్టేడియంలో సోమవారం జరిగిన మ్యాచ్ లో అన్ని రంగాల్లో రాణించిన ఆరెంజ్ ఆర్మీ.. 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి ఎలిమినేట్ అయింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన లక్నో సూపర్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 205 పరుగులు చేసింది. ఓపెనర్ మిషెల్ మార్ష్ స్టన్నింగ్ ఫిఫ్టీ (39 బంతుల్లో 65, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో ఇషాన్ మలింగాకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ లో సన్ రైజర్స్ 18.2 ఓవర్లలో 4 వికెట్లకు 206 పరుగులు చేసి విజయం సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకర ఫిఫ్టీ (20 బంతుల్లో 59, 4 ఫోర్లు, 6 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో దిగ్వేశ్ రాఠీకి రెండు వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్ లో ఫస్ట్ బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ కు ఓపెనర్లు మార్ష్, ఐడెన్ మార్క్రమ్ (38 బంతుల్లో 61, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగడంతో పవర్ ప్లేలోనే 69 పరుగులు సాధించారు. ముఖ్యంగా ఓపెనర్లు ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 115 రన్స్ తర్వాత మార్ష్ ఔటైనా, మార్క్రమ్ మాత్రం దూకుడు కొనసాగించాడు. అంతకుముందు 28 బంతుల్లోనే మార్ష్ ఫిఫ్టీ సాధించాడు. ఇక వన్ డౌన్ లో వచ్చిన రిషభ్ పంత్ (7) షరామాములుగానే మరోసారి విఫలమయ్యాడు. ఆ తర్వాత నికోలస్ పూరన్ (26 బంతుల్లో 45, 6 ఫోర్లు, 1 సిక్సర్) జోరు చూపించి, వేగంగా ఆడాడు. ఆ తర్వాత మిడిలార్డర్ విఫలం కావడంతో లక్నో అనుకున్నదానికంటే తక్కువ స్కోరుకే పరిమితమైంది. కరోనా కారణంగా ఈ మ్యాచ్ కు దూరమైన విధ్వంసక ఓపెనర్ ట్రావిస్ హెడ్ స్థానంలో అథర్వ తైడే (13) అంతగా ఆకట్టుకోలేదు. అయితే మరో ఓపెనర్ అభిషేక్ శర్మ ఫ్యాబ్యులస్ ఫిఫ్టీతో జోరు కొనసాగించాడు. అతనికి ఇషాన్ కిషన్ (35) చక్కని సహకారం అందించాడు. వీరిద్దరూ రెండో వికెట్ కు 82 పరుగులను కేవలం 35 బంతుల్లోనే సాధించారు. ఈక్రమంలో కేవలం 18 బంతుల్లోనే అభిషేక్ శర్మ ఫిఫ్టీ సాధించాడు. ఆ తర్వాత తను వెనుదిరిగనప్పటికీ, హెన్రిచ్ క్లాసెన్ (28 బంతుల్లో 47, 4 ఫోర్లు, 1 సిక్సర్), కమిందు మెండిస్ (32 రిటైర్డ్ ఔట్) , కిషన్ సమష్టిగా ఆడి జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. తాజా ఫలితంలో లక్నో ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించింది. దీంతో చెన్నై, రాజస్థాన్, సన్ రైజర్స్, కేకేఆర్ తర్వాత ప్లే ఆఫ్ రేసు నుంచి నిష్క్రమించిన ఐదో జట్టుగా లక్నో నిలిచింది. ఇప్పటికే పంజాబ్, ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ ప్లే ఆఫ్స్ కు చేరుకోగా, మిగతా ఒక బెర్త్ కోసం ఢిల్లీ క్యాపిటల్స్, ముంబై ఇండియన్స్ పోటీపడనున్నాయి.









- రీతూ వర్మ

### రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో

# రీతూవర్మ దేవిక అండ్ డానీ వెబ్ సీరిస్

యంగ్ హీరోయిన్ మన తెలుగు అమ్మాయి రీతూ వర్మ తన అందం, అభినయంతో మంచి గుర్తింపు సంపాదించుకుంది. స్కిన్ షోకి దూరంగా కథకు ప్రాధాన్యమున్న పాత్రలే చేస్తూ దూసుకెళ్తున్నారు రీతూ. రీసెంట్‌గా త్రినాథరావు నక్కిన దర్శకత్వంతో సందీప్ కిషన్ హీరోగా తెరకెక్కిన 'మజాకా' మూవీ తో విజయం సాధించింది. ఇక ఇదే హిట్ జోష్‌లో రీతూ ప్రజంట్ 'దేవిక అండ్ డానీ' అనే రొమాంటిక్ అండ్ థ్రిలింగ్ వెబ్ సిరీస్‌తో రాబోతుంది. ఈ మధ్యకాలంలో థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను చూడాటానికి ప్రేక్షకులు బాగా ఆసక్తి చూపిస్తున్నారు. అందుకే రెటింగ్‌లో కూడా థ్రిలింగ్ చిత్రాలు ముందు స్థానంలో ఉంటున్నాయి. ఇందులో భాగంగా రీతు వర్మ నటిస్తున్న ఈ 'దేవిక అండ్ డానీ' అనే థ్రిలింగ్ వెబ్ సిరీస్‌ను జాయ్ ఫిల్మ్స్ ఈ సిరీస్ నిర్మించగా.. రీతు తో పాటుగా శివ కందుకూరి, సూర్య వశిష్ట, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్, తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇక ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ ఎంతో ఆకట్టుకోగా తాజాగా ఈ సిరీస్‌కు సంబంధించిప ట్రైలర్ విడుదల చేశారు.ఇందులో రీతు వర్మ టీచర్ రోల్ లో డిఫరెంట్‌గా ఉండబోతున్నట్లు- తెలుస్తోంది. మొదట్లో కామెడీ నడిచి ఒక్కసారిగా వైలెన్స్ మొదలైంది.కానీ ఎక్కడ కూడా స్టోరీ లీక్ అవ్వకుండా ట్రైలర్ ను బాగా కట్ చేశారు. మొత్తానికి రొమాంటిక్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. కాగా ఈ చిత్రం జూన్ 6 నుంచి డిస్నీ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది.






# వార్-2 గ్లింప్స్ విడుదల

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ ప్రస్తుతం బాలీవుడ్ మూవీ 'వార్ 2'లో నటిస్తున్న విషయం తెలిసిందే. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. ఎన్టీఆర్ మొదటిసారి బాలీవుడ్ సినిమాలో నటించనుండటంతో ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి. గతంలో వచ్చిన వార్ సినిమాలో హృతిక్ రోషన్, -టైగర్ ష్రాఫ్ కలిసి నటించారు. ఈ రెండో భాగంగా తారక్ హృతిక్ తలపడనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ చాలా వరకు పూర్తయ్యిందని తెలుస్తుంది. తాజాగా ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా వార్ 2 గ్లింప్స్ ను విడుదల చేశారు. ఈ మూవీ అప్ డేట్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎప్పటినుంచో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఎన్టీఆర్ కు బర్త్ డే విషెస్ తెలుపుతూ.. అదిరిపోయే వీడియోను విడుదల చేశారు. మెం-త్తనికి ఆగస్ట్ 14 న ప్రేక్షకుల ముందుకు రానుంది.




# కీరవాణిని సన్మానించిన పవన్ కళ్యాణ్

మన మూలాల నుంచి పుట్టిన వ్యక్తి అంతర్జాతీయ స్థాయికి ఎదగడం అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం, అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్ అన్నారు. ఆయన కీలక పాత్రలో నటించిన హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'హరి హర వీరమల్లు' క్రిష్ జాగర్లమూడి, ఏఎం జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత ఎం.ఎం.కీరవాణి స్వరాలు సమకూర్చారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు కీరవాణి స్టూడియోను సందర్శించిన పవన్ కల్యాణ్ ఆయనను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. 'హరిహర వీరమల్లు' కోసం కీరవాణి చేసిన 'సలసల' పాటను 50 సార్లు విన్నా. పౌరుషం తగ్గితే సలసల పాట వింటే పౌరుషం వస్తుందని అన్నారు. తన జీవితాన్ని ప్రభావితం చేసిన అంశాలను కథలుగా మలిచి రాసిన పుస్తకాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ-సీఎం పవన్ కల్యాణ్‌కు కీరవాణి బహుమతిగా అందించారు. 'మీరు అందుకున్న ఆస్కార్ ఎక్కడ ఉంది' అంటూ ఆప్యాయంగా పవన్ అడగటంతో కీరవాణి తన గదిలోకి వెళ్లి తీసుకొచ్చి మరీ చూపించారు. ఆ అవార్డును పవన్ కల్యాణ్ తన చేతుల మీదుగా మరోసారి కీరవాణికి అందించారు. ఇందుకు సంబంధించిన వీడియోను చిత్ర నిర్మాణసంస్థ విడుదల చేసింది. ఏఎం రత్నం నిర్మాతగా వ్యవహరించిన 'హరి హర వీరమల్లు' జూన్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. నిధి అగర్వాల్ కథానాయిక. బాబీ డియోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు.


# పట్టాలకెక్కిన తేజా సజ్జా మిరాయ్ మూవీ



హనుమాన్ సినిమాతో హీరోగా తేజ సజ్జా మార్కెట్ ఎలా పెరిగిందో తెలిసిందే. దెబ్బకు మూడు వందల కోట్ల క్లబ్ లో జాయిన్ అయిపోయాడు. అయి-ంతే హనుమాన్ వచ్చి ఏడాది దాటిపోయింది. కానీ ఇంకో కొత్త మూవీని ప్రేక్షకుల ముందుకు తీసుకు రాలేకపోతున్నాడు. గత ఏడాది తేజ సజ్జా 'మిరాయ్' అనే ప్రాజెక్టుని ప్రకటించారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ యాక్షన్-అడ్వెంచర్ లో, తేజ సజ్జా సూపర్ యోధ పాత్రలో కనిపించనున్నాడు. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ గురించి ఇంట్రెస్టింగ్ అప్ డేట్ ఒకటి బయటకు వచ్చింది. నిర్మాత ముంబైలోని చారిత్రాత్మక గుహలలో సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ను ప్రారంభించాడు. తేజ సజ్జా తో పాటు-, కొంతమంది ప్రధాన పాత్రలు కూడా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. ఆగస్టులో విడుదల డేట్ అనుకోగా ఆ గడువుకు చేరుకోవడానికి సినిమాకు సంబంధించిన పనులు.. షెడ్యూల్ ప్రకారం స్పీడ్ గానే జరుగుతున్నాయి. ఇక రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ప్రతినాయకుడిగా, రితికా నాయక్ కథానాయికగా నటించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 8 వేర్వేరు భాషలలో 2డి మరియు 3డి ఫార్మాట్లలో గ్రాండ్ గా విడుదల అవుతుంది.




# ఎల్లమ్మ కోసం వేణు అష్టకష్టాలు



ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన 'బలగం' సినిమా ఎంత పెద్ద విజయం సాధించిందో చెప్పక్కర్లేదు. చిన్న పెద్ద తేడా లేకుండా పలేటూరు నుంచి బస్సులు కట్టుకొని వచ్చి మరీ ఈ మూవీని చూశారు ప్రేక్షకులు. మొత్తానికి ఇప్పటివరకు కమెడియన్‌గా ఉన్న వేణు.. మొదటి సినిమాతోనే ఒక ప్రత్యేక స్థానం నమ్మకం సంపాదించుకున్నాడు. దీంతో వేణు దర్శకుడిగా బిజీ అవుతాడని, బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడని అంతా అనుకున్నారు. కానీ..ఆయన 'ఎల్లమ్మ' అనే సినిమాను చేయాలనే సంకల్పంతో గత ఏడాది కాలంగా అదే స్క్రిప్ట్‌తో హీరోల చుట్టూ తిరుగుతున్నట్లు- తెలుస్తోంది. ముందుగా ఈ కథను నానికి వినిపించాడని, ఆయన ఆసక్తి చూపించినప్పటికి ఫైనల్ వర్షన్ నచ్చక పోవడంతో సున్నితంగా తిరస్కరించారట. దాంతో ఈ కథ తో శర్వానంద్ వద్దకు వేణు వేళ్లారట. ఆయన సైతం తిరస్కరించారని తెలుస్తోంది. హనుమాన్ హీరో తేజ సజ్జా ఆసక్తి చూపించినా, ఇతర కమిట్‌మెంట్స్ వల్ల ఇప్పట్లో చేయలేను అన్నారట. దీంతో ఫైనల్‌గా నితిన్ వద్దకు చేరుకుంది. ఆయన పూర్తి కథ విన్న తర్వాత ఓకే అన్నారు, త్వరలోనే ఒప్పందాలు సైతం పూర్తి అవ్వబోతున్నాయట. ఇందులో భాగంగా తాజాగా వేణు ఈ మూవీకి సంబంధించిన అప్ డేట్ ఇచ్చారు.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ 'ఎల్లమ్మ' అంటూ స్క్రిప్ట్ బుక్ పట్టుకుని పిక్ షేర్ చేశాడు వేణు. మొత్తానికి గట్టిగా ప్లాన్ చేశాడు. రెండో సినిమా కూడా భారీ విజయం సాధించేలా ఉంది. ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ ఈ సినిమాను తన బ్యానర్‌లో నిర్మిస్తున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



# విద్యార్థులను తీర్చిద్దేది ఉపాధ్యాయులే.

## కలెక్టర్ సందీప్ కుమార్ ఝా..



**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల (కోక్కుల వంశీ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి జీవితాలను బాగు చేసే సువర్ణవకాశం టీచర్లకు లభించిందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని గీతనగర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న 5 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు గణితం, ఏఐ టూల్స్ లో వెనుక పడకుండా వినూత్న పద్ధతులలో వారికి అర్థమయ్యేలా బోధన సాగించాలన్నారు. నూతన బోధన పద్ధతులు, పిల్లలకు బోధించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు రెగ్యులర్ గా పాఠశాలకు హాజరయ్యే విధంగా ఉపాధ్యాయులు ఫాలో అప్ చేయాలని సూచించారు. పిల్లల గణిత పరిజ్ఞానంపై దృష్టి సారించాలని, వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులు ఇంటర్లో అధికంగా వైఫల్యం చెందుతున్నారని, విషయ పరిజ్ఞానంలో ముందస్తు నుంచి విద్యార్థులను బలోపేతం చేస్తే వైఫల్యాలను నిరోధించవచ్చని తెలిపారు. హిస్టరీ, సివిక్స్, రాజ్యాంగం లో ముఖ్యమైన ఆర్టికల్స్, జియోగ్రఫీ, ఎక్నామిక్స్ సబ్జెక్టులో ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు సులువుగా అర్థమయ్యేందుకు పాటించాల్సిన బోధన పద్ధతుల పై పలు సూచనలు చేశారు. విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు లభించిందని అన్నారు. సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని, మంచి విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధనరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణను ప్రారంభించిన ఎంఈఓ



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి):** కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల పాఠశాలలో కోరుట్ల మండలంలోని ఈఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కెపాసిటీ బిల్డింగ్ పైన ఐదు రోజుల శిక్షణను మంగళవారం ఎంఈఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గంగుల నరేషం మాట్లాడుతూ పిల్లల్లో విషయ పరిజ్ఞానంతో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా బోధన మెరుగుపరిచి, పిల్లల్లో బోధన సామర్థ్యాలు పెంచాలని కోరారు. స్థానిక కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణ మోహన్ రావు మాట్లాడుతూ పిల్లల్లో భావవ్యక్తీకరణ, విషయ పరిజ్ఞానంపై ఆసక్తికరమైన విధంగా బోధన ఉండాలని, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల స్థాయిలో విద్యను బలోపేతం చేసి ప్రభుత్వ పాఠశాలలను బతికించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ లు అందే శివప్రసాద్, సిరిపురం శ్రీనివాస్, అంకం దామోదర్, గంగుల రణధీర్, అన్నం మహేష్, మాసం చిరంజీవి, కోసరి శేఖర్, సీఆర్పీలు గంగాధర్, దేవేందర్, సత్యనారాయణ, మన్విత, జ్యోతి, కంప్యూటర్ ఆపరేటర్ రాజేశ్వర్ పాల్గొన్నారు.

## అవార్డ్స్ అందుకున్న టీఎంఆర్‌పీఎస్ నాయకులు



**నేటి సాక్షి, నారాయణపేట:** తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ షెడ్యూల్ కులాలు మహనీయుల జయంతుల ఉత్సవాల సందర్భంగా 2025 అవార్డులను ఎంపిక చేసింది. ఇందులో భాగంగా దళితరత్న అవార్డుకు టీఎంఆర్పీఎస్‌రాష్ట్ర కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ జోగు రామస్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజ్,జిల్లా నాయకులు సీమ బాలకిష్టయ్య, మరికల్ మండల టీఎంఆర్పీఎస్‌అధ్యక్షుడు గూప నర్సిములు, ధన్వాడ అధ్యక్షులు కలూరు నర్సిములు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ చేతుల మీదుగా హైదరాబాదులో దళిత రత్న అవార్డులను అందుకున్నారు. దీంతో వారు ప్రభుత్వానికి, జయంతి ఉత్సవాల వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ,రాష్ట్ర టి.ఎం.ఆర్ పిఎస్ అధ్యక్షులు ఎస్. బాలరాజ్ మాదిగ మరియు దళిత సంఘాల నాయకులకు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధ్యాయుల శిక్షణ శిబిరం పరిశీలన



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ జాజాపూర్ ఉన్నత పాఠశాలలో, పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల గ్రౌండ్ నారాయణపేటలో జిల్లావ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయులకు జరుగుతునన శిక్షణా తరగతులను డీఈవో గోవిందరాజు, పరిశీలకులు డైట్ లెక్చరర్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఉన్నత పాఠశాల తెలుగుకు సంబంధించి ఉపాధ్యాయుడు ప్రేరణాత్మకంగా ఉండడం ఆదర్శవంతంగా ఉండడం అలాగే భాషా బోధన లక్ష్యాలు పాఠ్యప్రణాళికలు నాణ్యమైన విద్యను అందించటం బడిని బలోపేతం చేయటం ఎలా మూల్యాంకనం విద్యాబోధనలోసాంకేతికతను జోడించడం సృజనాత్మకత అంశాలు సామర్థ్యాలను అభివృద్ధి చేయటం కనీస సామర్థ్యాల అభ్యసనకు సంబంధించి అనుసరించాల్సిన వ్యూహాలు జీవన నైపుణ్యాలు విలువల విద్య మొదలగు అంశాలపై ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ ఇవ్వనున్నారు. ప్రిన్సిపాల్ సెక్రటరీ యోగితా రాణా మరియు సీర్ట్ డైరెక్టర్ రమేష్ జూమ్ మాధ్యమంలో ప్రధానోద్యాలతో ముచ్చటించారు.

# విత్తనాల ధరలు తగ్గించాలని రాస్తారోకో

## రాయికల్ సొసైటీ ముందు ధర్నా



నేటిసాక్షి, రాయికల్ : జీలుగు, జనుము విత్తనాలతో పాటు ఎరువుల ధరలను పెంచడాన్ని నిరసిస్తూ రాయికల్ మండల కేంద్రంలో రైతులు మంగళవారం రోడ్డెక్కారు. స్థానిక సోసైటి ముందు ప్రధాన రహదారిపై బైఠాయించి రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టుతూ నినాదాలు చేసారు. పెంచిన ధరలను తగ్గించాలని, రైతులను ఆదుకోవాలని, వ్యవసాయాన్ని కాపాడాలని కోరుతూ ఆందోళన నిర్వహించారు. పెంచిన జీలుగు, జనుము విత్తనాల ధరలను తగ్గించాలని డిమాండ్ చేసారు. పెంచిన ధరల వల్ల తమకు రూ. 1వెయ్యి అదనపు భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. రైతులకు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని నినాదాలు చేసారు. రాస్తారోకోతో ట్రాఫిక్కు అంతరాయం నెలకొనగా ఎస్ఐ సుధీర్రావు, ఎఒ ముక్తీశ్వర్ లు చేరుకొని ఆందోళన కారులతో మాట్లాడారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లుతామని తెలిపి ఆందోళన విరమింపేసారు. ఆనంతరం వ్యవసాయాధికారి ముక్తీశ్వర్కు వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్రెడ్డి, బిజెపి పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ తహసీల్దార్‌గా గణేష్ బాధ్యతలు

**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ తహసీల్దార్గా జె.గణేష్‌ను నియమిస్తూ కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. రాయికల్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మంగళవారం బాధ్యతలు చేపట్టిన ఆయన, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఇప్పటిదాక ఇక్కడ తహసీల్దార్గా పని చేసిన మహ్మద్ అబ్దుల్ ఖయ్యుం 45 రోజుల పాటు ప్రభుత్వ ప్రతినిధిగా సౌదీ వెళ్తున్నారు. హజ్ యాత్రికుల సహాయార్థం సేవలు అందించేందుకు రాష్ట్ర మైనార్టీ శాఖ భారత ప్రభుత్వం స్టేట్ హజ్ ఇన్‌స్పెక్టర్‌గా పంపడంతో రాయికల్ తహసీల్ కార్యాలయంలో డీటీగా పని చేస్తున్న గణేష్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## 'బక్రీద్' పండక్కు జంతు వధ వద్దు



### మత పెద్దలతో కలెక్టర్ సత్యప్రసాద్

**నేటి సాక్షి, జగిత్యాల(రాధారపు నర్సయ్య):** బక్రీద్ పండుగను పురస్కరించుకొని హిందూ, ముస్లిం మత పెద్దలతో కలెక్టర్ సత్యప్రసాద్.. ఎస్పీ అశోక్ కుమార్ పీస్ మీటింగ్ ఏర్పాటు చేశారు. మంగళవారం జగిత్యాల జిల్లాలో బక్రీద్ సందర్భంగా జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్, ఎస్పీ, జగిత్యాల ఆర్డీవో, జిల్లా అధికారులు పాల్గొన్నారు. బక్రీద్ పండుగను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్లాటర్ చట్టం 1977 అనుసరించి ఎవరు కూడా ఆవులు, దూడలను వధించకూడదని సూచించారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్లాటర్ హౌస్ దగ్గర శానిటేషన్ సరిగా చూడడానికి మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని సరిహద్దుల్లో 8 చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ బీఎస్ లత, జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల జాతరను జయప్రదం చేద్దాం

- హైదరాబాద్ జలవిహార్ రజతోత్సవ సభకు తరలిరావాలి
- టీయూడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు గుండగోని జయశంకర్ గౌడ్



**నేటిసాక్షి, నల్లగొండ :** తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవ సభ కు జర్నలిస్టు సమాజం స్వచ్ఛందంగా తరలివచ్చి, జయప్రదం చేయాలని టీయూడబ్ల్యూజె నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గుండగోని జయ శంకర్ గౌడ్ కోరారు. టీజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 31 వ తేదీన 25 సంవత్సరాల సందర్భంగా హైదరాబాద్ లో నిర్వహించే రజతోత్సవ సభకు జిల్లా నుండి జర్నలిస్ట్ సోదరులు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. సోమవారం నల్లగొండలో టీజేఎఫ్ రజతోత్సవాల సంబంధిత పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2001 మే నెలలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే ఊపిరిగా టీజెఎఫ్ విర్భవించిందన్నారు. ఆనాడు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి రాష్ట్ర సాధించడంలో కీలక భూమిక పోషించిందన్నారు. టీజెఎ ఫ్ఏర్పడి 25 సంవత్సరాలు, పూర్తి అవుతున్న సందర్భంగా హైదరా బాద్ లోని జలవిహార్ లో 'జర్నలిస్ట్ ల జాతర 'ను నిర్వహిస్తున్నారని, ఈ జాతరకు అన్నీ రాజకీయ పార్టీల ముఖ్యులు హాజరవుతారన్నారు. హైదరాబాదులోని జలవిహార్ లో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రవితోత్సవ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ జాతరకు జిల్లా లోని అన్ని మండలాల నుంచి జర్నలిస్టు సోదరులు కావాలని అన్నారు. టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సార్ అధ్యక్షతన రజతోత్సవ సభనుని ర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషరాజుపల్లి వీరస్వామి, యూనియన్ జిల్లాప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలింక గురుపాదం, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వెంకటరెడ్డి, కార్యదర్శి స ల్వాది జానయ్య, నాయకులు కంది వేణు, శ్రీనివాస్, దండంపల్లి రవి కుమార్, ఉబ్బని సైదులు, ఓడపల్లి మధు, ముచ్చర్ల శ్రీనివాస్, పెద్దగోని మధు, మహేశ్వరపు రాంప్రసాద్, రెమిడాల మధు, పాలకూరి శేఖర్, జాజాల కృష్ణ, భాస్కర్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
21 మే 2025



# ఉద్యోగుల బదిలీ కొత్త విధానాన్ని రద్దు చేయాలి

## ఐఎన్‌టీయూసీ డిమాండ్



**గోదావరిఖని, నేటి సాక్షి (రమేష్):** సింగరేణి సంస్థలో అమలులోకి తెచ్చిన కొత్త బదిలీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ డిమాండ్ చేసింది. ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ డిమాండ్‌ను సంస్థ యాజమాన్యానికి స్పష్టం చేశారు. ఇటీవల విడుదల చేసిన కొత్త బదిలీ సర్క్యులర్ ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయడమే కాకుండా, వారిని మానసిక ఆవేదనకు గురిచేస్తూ నష్టాన్ని కలిగించే విధంగా ఉందని తెలిపారు. ఈ సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కోరారు. సింగరేణి కోల్‌మెన్స్ లేబర్ యూనియన్ తరఫున ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సీసీఎండీకి వినతిపత్రం అందజేశారు. ఆయన ఆదేశాల మేరకు అన్ని ఏరియాల్లో ఐఎన్‌టీయూసీ శ్రేణులు పాత్రికేయ మిత్రుల ద్వారా యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడంలో నిమగ్నమయ్యాయి. కార్మికులకు అనుకూలంగా ఉండే బదిలీ విధానాన్ని కొనసాగించాలని, కొత్త సర్క్యులర్‌లో పేర్కొన్న విధంగా సేవా నిబంధనలతో వారిని ఇబ్బందులకు గురిచేయరాదని తెలిపారు. సింగరేణి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా గుర్తింపు పొందిన కార్మిక సంఘాలపై సంప్రదన లేకుండానే ఈ విధమైన నిర్ణయాలు తీసుకోవడం వలన ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని హెచ్చరించారు. సీసీఎండీ, డైరెక్టర్లు మరోసారి పరిగణలోకి తీసుకుని ఈ సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి దాసు, సెంట్రల్ నాయకులు గడ్డం కృష్ణ, శ్రీనివాస్, రమేష్, బ్రాంచ్ సెక్రటరీ ఏ. శ్రీనివాస్, ఎల్. ఆంజనేయులు, గడ్డం వెంకటేశ్వర్లు, బర్ల మనోహర్, సదానందం, రవి, రామస్వామి, కుమారస్వామి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుంది

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- చందుర్తి మండలంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పంపిణీ



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** పేదల సొంతింటి కళను ప్రజా ప్రభుత్వం నెర వేరుస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చందుర్తి మండలం లో రెండో విడత క్రింద 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సొంత స్థలం ఉన్న నిరుపేదలను గుర్తించి మొదటి విడతలో చందుర్తి మండలంలో 503 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను వంచనకు గురి చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల వ్యవధిలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టిసి బస్సులో ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించామని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, రైతులకు రూ.2లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రెసిడెన్షియల్ పాఠశాలలో 40శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీల పెంపు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం వంటి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని గుర్తుచేశారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాళ్ళ కోతలు ఉండేవని, నేడు ఎక్కడా కోతలు లేకుండా పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నామని తెలిపారు.

### పేదల సొంతింటి రేవంత్ సర్కారు నెరవేరుస్తుంది

పేదల సొంతింటి రేవంత్ సర్కారు నెరవేరుస్తుందని విప్ పేర్కొన్నారు. 400 స్క్వేర్ ఫీట్ నుంచి 600 స్క్వేర్ ఫీట్‌లోపు ఇంటి నిర్మాణం జరిగితే 4 దశల్లో గ్రీన్ ఛానల్ ద్వారా రూ.5 లక్షల సహాయం అందుతుందన్నారు. బేస్మెంట్ దశలో లక్ష రూపాయల, గోడల దశలో లక్షా 25 వేలు, స్లాబ్ దశలో లక్షా 75 వేలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఇంటి జాగా లేని నిరు పేదలకు కూడా రెండో దశలో ఇండ్లు తప్పకుండా ఇస్తామని, ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదన్నారు. గతంలో పేదలకు అసైన్మెంట్ భూముల పంపిణీ చేసింది తమ హయంలో మాత్రమేనని, గత 10 సంవత్సరాల కాలంలో అసైన్మెంట్ కమిటీలు లేవని, నేడు మరోసారి భూ భారతిలో ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి నిరుపేదలకు ఇంటి స్థలాలు అందిస్తామని అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ చందుర్తి మండలంలో రెండో విడత కింద 503 లబ్ధిదారులను పారదర్శకంగా అర్హులుగా ఎంపిక చేసి నేడు ఉత్తర్వులు పంపిణీ చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఎంపికైన లబ్ధిదారులు వెంటనే నిర్మాణ పనులు నెల రోజుల లోపు ప్రారంభించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ హౌసింగ్ శంకర్, మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, రుద్రంగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మల్లేశం, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, డైరెక్టర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న దర్శనానికి పటిష్ఠ భద్రత



## పెద్ద హనుమాన్ జయంతి కోసం 800 మంది సిబ్బందితో ఏర్పాట్లు

**నేటి సాక్షి, జగిత్యాల(రాధారపు నర్సయ్య):** జగిత్యాల జిల్లా కొండగట్టులో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు విభాగం పటిష్ఠ భద్రత ఏర్పాటు చేసింది. ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తులు స్వామివారిని నిర్బంధంగా దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అతడు వెల్లడించిన వివరాల ప్రకారం, బందోబస్తును నాలుగు సెక్షన్లుగా విభజించి మూడు షిఫ్టులలో విధులను కేటాయించారు. మొత్తం 800 మంది పోలీసు సిబ్బంది ఈ క్రమంలో విధుల్లో పాల్గొంటున్నారు. ఆలయానికి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎస్పీ పోలీసు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా శ్రద్ధతో విధులు నిర్వహించాలని, భక్తుల ప్రశాంతతకు భంగం కలిగించే చర్యలు ఏవైనా గమనిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఓర్పుతో మార్గనిర్దేశం చేస్తూ మన్ననలు పొందే విధంగా వ్యవహరించాలని అన్నారు.



### ట్రాఫిక్, పార్కింగ్‌పై ప్రత్యేక చర్యలు

ఈ ఏడాది భక్తుల రద్దీ పెరగనుండటంతో భారీ వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్టు ఎస్పీ తెలిపారు. ట్రాఫిక్ జాములు తలెత్తకుండా సంబంధిత ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించినట్టు పేర్కొన్నారు. రాత్రివేళల్లో ప్రమాదాలు జరగకుండా స్టాపర్లు, కోన్లు, స్టికర్లు ఏర్పాటు చేసినట్టు వివరించారు.

### పాదయాత్ర భక్తులకు సూచనలు

హనుమాన్ జయంతి సందర్భంగా కాలినడకన వచ్చే భక్తులు రోడ్డుపై వాహనాలను గమనిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలన్నారు. దీక్షపరుగాల బ్యాగులు, జెండాలపై రేడియం స్టికర్లు అతికించామని, రాత్రివేళల్లో భద్రత కోణంలో ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, రాములు, ఎస్పీ ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, సీఐలు రవి, రామ్ నరసింహారెడ్డి, సురేష్, అనిల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వేణు, ఇతర జిల్లాల నుంచి వచ్చిన సీఐలు, ఎస్సైలు, పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ధన్వాడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా శంకరయ్య



**నేటి సాక్షి, నారాయణపేట:** నారాయణపేట జిల్లాలోని ధన్వాడ ప్రెస్ క్లబ్ ఎన్నికలు మంగళవారం నిర్వహించగా, అధ్యక్షుడిగా కంసాన్పల్లి శంకరయ్య ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహులు, ఆంజనేయులు, ఇమామ్, వీరేష్, శ్రీనివాసులు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు



**నేటి సాక్షి, వేమనపల్లి:** నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై శ్యామ్ పటేల్ అన్నారు. మంగళవారం నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని య్యారం, సూరారం, జిల్లేడ, నాగారం, జాజులపేట, దస్నాపూర్, గొర్లపల్లి, నీల్వాయి, కేతనపల్లి, ముల్కలపేట గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ వీటి వల్ల నేరాల నియంత్రనతో పాటూ ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు వ్యక్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు. మండలంలో అన్నీ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

# రేపు లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు

**నేటిసాక్షి, రాయికల్ :** రాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు రాయికల్ ఎంపీడీవో చిరంజీవి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు జరిగే ఇంటర్వ్యూలకు మైనార్టీ లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు. 11.30 గంటలకు ఈబీసీ అభ్యర్థులు హాజరుకావాలని కోరారు.

# కార్మిక వ్యతిరేక విధానాలు వీడాలి

## కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన యునైటెడ్ ఫోరం



**గోదావరిఖని, నేటి సాక్షి (రమేష్):** కేంద్ర బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విరమించాలంటూ ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఎన్టీపీసీ ప్లాంట్ గేట్ 2 వద్ద యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ కార్మికులకు నష్టదాయకంగా మారిన నూతన నలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని అసంఘటిత రంగ కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26,000 నిర్ణయించి అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9న నిర్వహించనున్న దేశవ్యాప్త కార్మిక సమ్మెలో అన్ని రంగాలకు చెందిన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలంటూ పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం నాయకులు భూమల్ల చందర్, నాంసాని శంకర్, చిలుక శంకర్, ఈ. భూమయ్య, ఆర్. రాజమల్లయ్య, గిట్ల లక్ష్మారెడ్డి, ఎండి. జమీల్, సిహెచ్. సత్యం, ఏ. శ్రీనివాస్, వెంకటేష్, దండ రాఘవరెడ్డి, సమ్మిరెడ్డి, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తకు నివాళి



**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** ధర్మారం మండలం కటికనపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త నరేష్ వార్షిక స్మృతినిష్ఠగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సహా పలువురు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...



# దళితుడు మల్లేశం కుటుంబానికి న్యాయం చేయాలి

## హైకోర్టు ఆర్డర్ ఉల్లంఘించిన తహసీల్దార్ పై చర్య తీసుకోవాలి

## బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ కో ఆర్డినేటర్ నిశాని రాంచంద్రం




**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని కాంపెల్లి మల్లేశం అనే నిరుపేద దళిత రైతుకు చెందిన భూమిని అక్రమంగా ఇతరుల పేరిపై మార్చిన తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి చర్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో, బెజ్జంకి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐదు రోజులుగా కొనసాగుతున్న నిరసనకు మంగళవారం బహుజన సమాజ్ పార్టీ సెంట్రల్ కో ఆర్డినేటర్ నిశాని రాంచంద్రం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గానికి చెందిన కాంపెల్లి మల్లేశం 33 ఏండ్ల కింద వడ్లూర్ బేగంపేట్ శివారులోని సర్వే నం. 874/డీ ఎ2-01 గుంటలు, 874/ఏ ఎ0-35 గుంటల భూమిని గుండా మాధవా రెడ్డి నుంచి కొని, అప్పటి నుంచే సాగు చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తున్నారని తెలిపారు. 2017లో ఆయన్ను అధికారికంగా ఆర్వోఆర్ద్వారా గుర్తించి 13బీ, 13సీ పాస్‌బుకులు జారీ చేసిన తహశీల్దార్, తాజాగా అదే భూమిని ఇతరులకు అక్రమంగా మార్చి దళిత కుటుంబాన్ని నష్టపరిచారని ఆరోపించారు. ధరణి పోర్టల్ లో తప్పుడు నమోదు వల్ల గుండా బాపు రెడ్డి అనే వ్యక్తికి పాస్‌బుక్ రావడం, తర్వాత లత అనే వ్యక్తికి అక్రమంగా రిజిస్ట్రేషన్ జరగడం, ఈ వ్యవహారంపై ఎస్సీ, ఎస్టీ కమిషన్, హైకోర్టు ఉత్తర్వులను నిర్లక్ష్యం చేయడం చూస్తే తహశీల్దార్ లంచాల పర్వంలో పాలుపంచుకున్నారని స్పష్టం అవుతుందన్నారు. కలెక్టర్, హుస్నాబాద్ ఆర్డీవో స్పందించి, అక్రమంగా మార్చిన పట్టాలను రద్దు చేసి, మల్లేశం కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంపెల్లి మల్లేశం కుటుంబ సభ్యులతో పాటు బహుజన సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వజ్రా రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ..



**నేటి సాక్షి, ఉమ్మడి నల్లగొండ బ్యూరో:** సూర్యాపేట మండల పరిధిలోని బాలెంల గ్రామ సమీపంలో గల వజ్రా రైస్ మిల్లులో ఐకెపి ధాన్యం దిగుమతులను మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ధాన్యం దిగుమతులను పరిశీలించి వర్షాల వలన రైతులు ఇబ్బందులు పడకుండా ఉండే విధంగా చూసుకోవాలని వజ్రా రైస్ మిల్ ఎండి ఒట్టే జానయ్య యాదవ్ కి సూచించారు. అలాగే మిల్లులోని రికార్డులు, ధాన్యం మైచర్, యంత్రాలు, బియ్యాన్ని పరిశీలించారు. రోజుకు వచ్చే ధాన్యం బస్తాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వట్టె జానయ్య యాదవ్ మాట్లాడుతూ. వజ్రా మిల్లులో వర్షాల వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా ధాన్యం దిగుమతి పాయింట్లను కూడా పెంచామని తెలిపారు.

# ఉపాధ్యాయులకు శిక్షణ షురూ



**వేమనపల్లి, నేటి సాక్షి:** ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక విద్యను బలోపేతం చేయడాన్ని లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధన (ఎఫ్ఎల్ఎన్) శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జడ్పీఎస్ఎస్ కిష్టంపేటలో ప్రారంభించారు. ఈ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి బి.శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో చదవడం, రాయడం, లెక్కించడం వంటి కనీస నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని తెలిపారు. బడి ప్రారంభానికి ముందే ఉపాధ్యాయులకు ఇలాంటి శిక్షణ ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కుమారస్వామి, రిసోర్స్ పర్సన్లు టి.శంకర్, సిహెచ్.వినయ్ కుమార్, బి.సంతోష్, మహేందర్, శ్రీధర్, అనూష, శ్రీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు. మండలంలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అందరూ శిక్షణలో పాల్గొన్నారు.

# ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ బర్త్‌డే



**నేటి సాక్షి, ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో:** మేళ్లచెరువు మండల కేంద్రంలో జూనియర్ నందమూరి తారకరామారావు 42వ పుట్టినరోజు వేడుకలను ఎన్టీఆర్ అభిమాన సంఘం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా మేళ్లచెరువులోని ఐడియల్ స్కూల్‌లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో జిల్లా ల్యాబ్ మెడికల్ ఆఫీసర్ నజీర్ పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ అభిమానులు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు గోపి, సాతులూరి నితిన్, సాయి వివేక్, రాకేష్, మధు, విజయ్, రాజేష్, కార్తీక్‌తో పాటు నందమూరి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలి

## తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి సూచనలు

**నేటి సాక్షి ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల (కోక్కుల వంశీ):** రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో వానకాలానికి కావలసిన విత్తనాల లభ్యతపై సమీక్ష సమావేశం తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ ప్రాంతీయ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### విత్తన సరఫరా ప్రణాళిక:

చైర్మన్ అన్వేష్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, సంస్థ ద్వారా ఈ సీజన్‌లో 97,200 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలను జిల్లా మొత్తం రైతులకు అందజేయనున్నట్టు తెలిపారు. అదనంగా నాణ్యమైన వరి విత్తనాలు 1.20 లక్షల క్వింటాళ్లు, కంది 150 క్వింటాళ్లు, పెసర 200 క్వింటాళ్లు, మినుము 400 క్వింటాళ్లు, వేరుశనగ 1775 క్వింటాళ్లు సరఫరా చేయనున్నట్లు పేర్కొన్నారు. అన్వేష్ రెడ్డి వ్యవసాయ అధికారులకు రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని, నకిలీ విత్తనాల గురించి ప్రత్యేక అప్రమత్తత తీసుకోవాలని సూచించారు. వానకాలంలో ముందస్తుగా సరైన, నాణ్యమైన విత్తనాల లభ్యత కోసం అధికారులను చురకగా వ్యవహరించవలసినదిగా అన్నారు.

### రాయితీలు, సౌకర్యాలు:

తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ తమ సొంత విక్రయ కేంద్రాల ద్వారా విత్తనాలను ఆరు శాతం రాయితీతో అందిస్తోంది. రెండు టన్నుల పైగా ఆర్డర్ చేసినప్పుడు రవాణా ఖర్చులు లేకుండా ఆరు శాతం రాయితీతో రైతుల వద్దకు విత్తనాలు చేరవుతాయని చైర్మన్ తెలిపారు. అదేవిధంగా, సిరిసిల్ల జిల్లా లో 18 ఐకేపీలకు విత్తన లైసెన్సులు జారీ చేసి, 50% సబ్సిడీతో మహిళా సంఘాల ద్వారా పచ్చిరొట్ట విత్తనాల అమ్మకాలు నిర్వహించడం ద్వారా మహిళల వ్యవసాయ వ్యాపార సాధికారతను



సాధించగలదని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాంతీయ మేనేజర్ విష్ణువర్ధన్ రెడ్డి, విత్తన అధికారిణి మౌనిక, మండల వ్యవసాయ అధికారులు, తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మహిళా సంఘాలు, ఐకేపీ ప్రతినిధులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల డీలర్లు, డీసీఎంఎస్ ఆగ్రోస్, రైతు సేవా కేంద్రాల డీలర్లు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం

## అట్రాసిటీ కేసుల్లో పరిహారం చెల్లింపుపై సమీక్ష



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సమావేశంలో అట్రాసిటీ కేసుల పరిహార చెల్లింపులు, ప్రభుత్వ పథకాల అమలు, సమస్యల పరిష్కారంపై సమీక్ష జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఎస్సీ కార్పొరేషన్ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, కమిటీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పునరావృతమవుతున్న సమస్యలను దృష్టిలోకి తీసుకున్నామని, పోలీసు, రెవెన్యూ, సంబంధిత శాఖలతో కలిసి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నష్టపరిహారానికి అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి నివేదికలు పంపినట్లు తెలిపారు. నిధులు అందిన వెంటనే అట్రాసిటీ కేసులకు పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. కమిటీ సభ్యుల్లో బిర్రు మహేందర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అనంతరం రాజీవ్ యువ కిరణాలు పథకంలో న్యాయం జరిగేలా చూడాలని కోరారు. మహంకాళి యాదగిరి ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో పర్యవేక్షణ పెంచాలని, సివిల్ రైట్స్ డే రోజున మండల అధికారుల పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలకుర్తి విజయ్ కుమార్ అట్రాసిటీ కేసుల్లో రాజకీయ హస్తం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. భూక్య హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తన ఆధ్వర్యంలో పౌష్టికాహారం మెరుగుదలకు కలెక్టర్ కు అభినందనలు తెలిపారు. నమిండ్ల చిన్న స్వామి మాట్లాడుతూ ఏనుమాముల మార్కెట్ పరిధిలో మిర్చి యార్డ్ నుంచి వెలువడుతున్న కాలుష్యం కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివరించి, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, వరంగల్ ఏసీపీ నందిరాం నాయక్, మామునూరు ఏసీపీ తిరుపతి, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ఇతర అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వే బ్రిడ్జి దందా.. తూకాల్లో మోసాలు

## రైతుల్ని మోసం చేస్తూ లాభాలు గడిస్తున్న మిల్లర్లు



**నేటి సాక్షి, మహబూబాబాద్ (భూక్యా రవినాయక్):** నర్సింహులపేట మండలంలోని పెద్దనాగారం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకాల్లో అవకతవకలు వెలుగులోకి వచ్చాయి. కొనుగోలు అనంతరం ధాన్యాన్ని తరలిస్తున్న ట్రాక్టర్లు రైస్ మిల్లులకు చేరుకున్న సమయంలో వే బ్రిడ్జిలపై తూకాలు వేయగా, రైతులకు తూకాల్లో తేడాలు కనిపించాయి. వే బ్రిడ్జిలో తూకం వేసినపుడు వచ్చిన తేడాలపై అనుమానంతో వారు ఇతర బ్రిడ్జిల వద్ద ధాన్యాన్ని తిరిగి తూకం వేయించారు. అయితే అక్కడ వేరే తూకాలు వచ్చాయి. దీనిపై రైతులు బ్రిడ్జి నిర్వాహకులను ప్రశ్నించగా, "మా బ్రిడ్జి తూకమే సరైనది, మిగిలినవి మాకు సంబంధం లేదు" అంటూ నిర్లక్ష్యంగా స్పందించారని పేర్కొన్నారు. దీనివల్ల ఒక్కో ట్రాక్టర్ వెనక రూ.5 వేల నుండి రూ.10 వేల వరకు నష్టం జరుగుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము మోసపోతున్నామని, తక్షణమే దీనిపై చర్యలు తీసుకోవాలని అధికారులు ఫిర్యాదు చేశారు.

# తుడా పరిధిలో కొత్త లేఔట్ల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

## తుడా ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య



**నేటి సాక్షి, తిరుపతి జిల్లా (బాదూరు బాల):** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) పరిధిలోని సూళ్లూరుపేట, నాయుడుపేట, వెంకటగిరి ప్రాంతాల్లో కొత్త లేఔట్ల ఏర్పాటుకు అనువైన స్థలాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని తుడా ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య తెలిపారు. మంగళవారం తుడా అధికారులతో కలిసి ఆయా ప్రాంతాల్లో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తుడా పరిధిలో ప్రజలకు ఉపయోగపడే భూములను గుర్తించి, వాటిని కొనుగోలు చేసి లేఔట్లుగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఇదే సమయంలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తుడా ఉపాధ్యక్షులను కలసి స్థానిక పార్క్, రోడ్ల అభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. తుడా బడ్జెట్ దృష్టిలో పెట్టుకుని అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని మౌర్య హామీ ఇచ్చారు. ఈ పరిశీలనలో తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, సిపిఒ దేవికుమారి, ఎల్‌పిఒ సుజనతో పాటు నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లెల్లో బెల్ట్ షాపుల జోరు




## వర్ధన్నపేట మండలంలో ఎక్సైజ్ శాఖ నిర్లక్ష్యంపై విమర్శలు

**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** వర్ధన్నపేట మండలంలో బెల్ట్ షాపుల రూపంలో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి. పేరుకు కిరాణా దుకాణాలుగా నడు-స్తున్న ఈ షాపుల్లో లోపల మాత్రం మద్యం బాటిళ్లు వం-పుసగా నిల్వ ఉండటం, ఏరులై పారేలా మద్యం అమ్మకాలు సాగుతుండటం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో వీటి సంఖ్య వేగంగా పెరుగుతోంది. ప్రతి బెల్ట్ షాపు యజమాని కిందిస్థాయి అధికారులకు రోజుకు రూ.2000 వరకు మామూలు చెల్లిస్తున్నట్టు ఆరోపణలు వెలువడుతున్నాయి. అధికారుల మౌన సమ్మతి వల్లే ఈ దందా నిర్బంధం లేకుండా సాగుతోందని స్థానికులు గుసగుసలాడుతున్నారు. ఒకవైపు సామాన్యులు కుటుంబ వేడుకల కోసం నాలుగు మద్యం బాటిళ్లు తెచ్చుకున్నా కేసులు పెట్టి హంగామా చేస్తున్న ఎక్సైజ్ శాఖ, మరోవైపు ఒక్కో వ్యక్తి 10%-%15 బాక్సుల మద్యం ఆటోల్లో తరలిస్తుండటం పట్ల మౌనం పాటిస్తోంది. తమ ఇంట్లో శుభకార్యం ఉందని కారణం చెబితే చాలని వదిలేస్తున్న తీరును చూసి ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ రవాణా, విక్రయాలపై ఎక్సైజ్ శాఖ నిజంగా చర్యలు తీసుకుంటుందా? లేక నిద్రమత్తులో ఉందా? అనే ప్రశ్నలు మండల ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి. మండల కేంద్రంలో రోజుకు వందల ఆటోలు మద్యం పెట్టెలతో వెళ్లిపోతున్నా, ఎవరూ పట్టించుకోకపోవడాన్ని ప్రజలు గట్టిగా ప్రశ్నిస్తున్నారు.

# వరంగల్ కిట్స్‌లో ఫుల్ స్టాక్ వెబ్ అప్లికేషన్స్‌పై ఇంటర్న్‌షిప్

### ఆరు వారాల ప్రత్యేక శిక్షణా కార్యక్రమం



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్), వరంగల్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (నెట్‌వర్క్స్-సీఎస్ఎన్) విభాగం ఆధ్వర్యంలో "ఫుల్ స్టాక్ వెబ్ అప్లికేషన్స్" పై ఆరు వారాల ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం మంగళవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని కిట్ సెమినార్ హాల్‌లో నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్ రెడ్డి మాట్లాడుతూ, ఈ ఇంటర్న్‌షిప్ విద్యార్థులలో సాఫ్ట్‌వేర్ తార్కికత, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పై నైపుణ్యాలను పెంపొందించడంలో దోహదపడుతుందని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ఐకాన్ టెక్నాలజీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ జరాటి మాట్లాడుతూ, బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగావకాశాలకు ఇది బలమైన వేదికవుతుందన్నారు. ఈ సందర్భంగా ఫార్మర్ రాజ్యసభ ఎంపీ, కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి. లక్ష్మికాంతరావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి, ఫార్మర్ ఎమ్మెల్యే, కిట్స్ అదనపు కార్యదర్శి వి. సతీష్ కుమార్ కంప్యూటర్ సైన్స్ అధ్యాపక బృందాన్ని అభినందించారు. కార్యక్రమంలో డీన్ అకడెమిక్ అఫైర్స్ ప్రొ. కె. వేణుమాధవ్, విభాగాధిపతి ప్రొ. పి. నిరంజన్, కో%-%ఆర్డినేటర్లు డా. ఎన్. సి. సంతోష్ కుమార్, డా. రఘురాము, డా. రాజు, రాజేష్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ డా. డి. ప్రభాకర చారి, పీఆర్ఓ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మంది విద్యార్థులు, అధ్యాపకులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

# ఎంజీఎం పీపీ యూనిట్ తనిఖీ

### వ్యాధి నిరోధక టీకాల భద్రత, సేవలపై డీఎంఅండ్‌హెచ్ఓ సమీక్ష



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** వరంగల్ ఎంజీఎం హాస్పిటల్‌లోని అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ (పీపీ యూనిట్)ను జిల్లా వైద్యాధికారి డాక్టర్ బీ. సాంబశివరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వెల్ బేబీ క్లినిక్‌లో నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. కోల్డ్ చైన్ భద్రతా విధానాలను, టీకాల నిల్వల నిర్వహణను పరిశీలించిన ఆయన, సంబంధిత రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు సులభంగా వైద్య సేవలు అందించే విధంగా పని చేయాలని, పట్టణాల్లో పర్యటించినప్పుడు పరిసరాలను సమీక్షించాలని సూచించారు. వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలు, ఇతర అంటువ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య సమాచారాన్ని సమయానికి సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ సింగ్, పీ.పీ.యూనిట్ వైద్యాధికారి డాక్టర్ ఎం. యశస్విని, హెచ్ఈఓ విద్యాసాగర్, సూపర్వైజర్ నర్మద, ఈవిన్ మేనేజర్ రవీందర్, నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి, రామ రాజేష్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

# వేలాడుతున్న విద్యుత్ తీగలు

### అధికారులపై రైతుల ఆగ్రహం

### గన్నేరువరం మండలంలో నిర్లక్ష్యంపై తీవ్ర అసంతృప్తి



**నేటి సాక్షి, గన్నేరువరం (బుర్ర అంజయ్య గౌడ్):** మండలంలోని పిచుపల్లి, హనుమాజ్‌పల్లి గ్రామాల్లో వేలాడుతున్న విద్యుత్ తీగలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యాన్ని తప్పుపడుతూ గ్రామస్థులు నిరసనకు దిగారు. రైతులు వెల్లడించగా.. పత్తి, వరి కోత సమయంలో హార్వెస్టర్లు విద్యుత్ తీగలకు తగలడం వల్ల ప్రమాదాలు చోటుచేసుకున్నట్లు తెలిపారు. తీగలు చేతికి అందేంత పొడవుగా వేలాడుతుండటంతో ఎప్పటికప్పుడు ప్రమాదం పొంచి ఉందన్నారు. వెంటనే చర్యలు తీసుకొని తీగలను సరిచేయాలని అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపడతామని రైతులు హెచ్చరించారు.



# అక్రమ నిర్మాణాల పరిశీలన

**నేటి సాక్షి, జిన్నారం:** జిన్నారం మండలంలోని అల్లి నగర్ గ్రామంలో గల 27 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు రావడంతో మంగళవారం నిర్మాణాలను రెవెన్యూ అధికారులు పరిశీలించారు. తాసిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ జయప్రకాష్ నారాయణ నిర్మాణాలు చేపడుతున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్ఐ జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో ఎలాంటి నిర్మాణాలను చేపట్టవద్దని, నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లింగ నిర్ధారణ చేస్తే చర్యలు

### స్కానింగ్ సెంటర్లపై కమిటీ సమీక్ష



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని, ఇలాంటి కార్యకలాపాలు జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై పర్యవేక్షణ కఠినంగా ఉండాలని, పిసిపి-ఎన్డిటి చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో కళాజతల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. లింగ నిర్ధారణ వల్ల బాలికల నిష్పత్తిలో ఏర్పడుతున్న వ్యత్యాసం భవిష్యత్ తరాలపై ప్రభావం చూపుతుందని ఆమె హెచ్చరించారు. కోర్టులు సహకారం అందిస్తున్నాయని జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి తెలిపారు. పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణలో ఉంటుందని డీసీపీ అంకిత్ కుమార్ సంక్వాలే తెలిపారు. మండల పరశురాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు ప్రజలలో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, ఏసీపీలు నందిరాం నాయక్, తిరుపతి, రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌వెంకన్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మిల్స్ కాలనీ సీఐ సస్పెన్షన్

### భూ వివాదం కేసు, మహిళ వేధింపుల ఆరోపణలపై చర్య



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** వరంగల్ మిల్స్ కాలనీ సీఐ జె. వెంకటరత్నాన్ని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఓ భూ వివాద కేసులో బాధితులకు న్యాయం చేయకుండా, తప్పుడు కేసు నమోదు చేయడమే కాకుండా మరణించిన వ్యక్తి పేరును నమోదు చేసి నిందితులకు సహకరించినట్లు తెలిసింది. అలాగే మరో కేసులో ఓ మహిళా నిందితురాలిని స్టేషన్ ఆవరణలో లైంగికంగా వేధించినట్టు విచారణలో నిర్ధారణ కావడంతో సీఐపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు.

# 856 కిలోల గంజాయి పట్టివేత.. దహనం



**నేటి సాక్షి, ఉమ్మడి వరంగల్:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలు డ్రగ్ కేసుల్లో స్వాధీనం చేసుకున్న గంజాయిని మంగళవారం దహనం చేశారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ విభాగం ఆదేశాల మేరకు, అమ్మవారిపేట వద్దని ఉన్న కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ ప్రాంగణంలో ఈ దహనం చేపట్టారు. డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, అదనపు డీసీపీ రవి, ఏసీపీ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు. మొత్తం 19 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 846 కిలోల 550 గ్రాముల గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ. 4 కోట్లు 28 లక్షలు 27 వేలుగా అంచనా వేయబడింది.



నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా...




బుధవారం 21 మే 2025

# కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కరువు

## బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్



**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** బీఆర్ఎస్ బుగ్గారం మండల అధ్యక్షుడు గాలిపెల్లి మహేష్ కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. ధర్మపురిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చేసిన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై వ్యాఖ్యలను ఖండిస్తూ విలేకరులతో మాట్లాడారు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గెలిచి సంవత్సరం కావస్తున్నా అభివృద్ధి పరంగా ఎలాంటి పనులు జరగలేదని, కేవలం ఎన్నార్‌ఈజీఎస్‌పనులు మాత్రమే కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్‌గా ఉన్నా నియోజకవర్గ అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించుకోలేదని విమర్శించారు. కేసీఆర్ హయాంలో కొప్పుల ఈశ్వర్ తీసుకువచ్చిన అభివృద్ధి ఇప్పటికీ కనిపిస్తోందని, అప్పటి విత్తనాల ధరలతో పోలిస్తే ఇప్పుడు రెట్టింపు ధరలు రైతులపై భారం పెడుతున్నాయని తెలిపారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాల ద్వారా చేపట్టిన సీసీ రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ, శుభ్రత వంటి పనులు ఇప్పుడు నిర్లక్ష్యం పాలవుతున్నాయని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పొన్నం సత్తన్న గౌడ్, మాజీ అధ్యక్షులు సిరినేని మల్లేశం, రహమాన్, దశర్తి పూర్ణచందర్, కట్ట రాజేందర్, ఉరిమట్ల బుచన్న, ధోరగండ్ల జగన్, ఎండీ అప్సర్, పరమల్ల కొమురయ్య, బిసగోని తిరుపతి, తుటిచెర్ల శంకర్, కేతి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి):** జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కోరుట్ల సీఐ సురేష్ బాబు దిశానిర్దేశంలో మంగళవారం ఐలాపూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి వద్ద డ్రంక్ అండ్ డ్రైవ్ సంబంధించి విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పోలీస్ సిబ్బంది, ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు.

## టంగుటూరి ప్రకాశం పంతులుకు ఘన నివాళి



**నేటి సాక్షి, తిరుపతి జిల్లా (బాదూరు బాల):** వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నేతలు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, శత్రుచర్ల పరీక్షిత్ రాజు, అలజంగి జోగారావు, తిప్పల నాగిరెడ్డి, మళ్ళ విజయ్ ప్రసాద్, వాసుపల్లి గణేష్ మరియు పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## లైబ్రేరియన్ ఎల్ఎన్ రెడ్డి ఉద్యోగ విరమణ



**నేటి సాక్షి, మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని మేరెడ్డి శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకునిగా సేవలందిస్తున్న సిహెచ్ ఎల్ఎన్ రెడ్డి మంగళవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పాఠకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఆయన 31 సంవత్సరాల పాటు గ్రంథాలయానికి అందించిన సేవలకు గాను ఎల్ఎన్ రెడ్డిని పూలమాలలు, శాలువలతో సన్మానించి ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు, పాఠకులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మకు సారె సమర్పణ



**నేటి సాక్షి, తిరుపతి (బాదూరు బాల):** తిరుపతి రూరల్ మండలంలోని వెంకటపతినగర్, దుర్గసముద్రం, ముండ్లపూడి గ్రామాల్లో జరుగుతున్న గంగమ్మ జాతర్ల సందర్భంగా, తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి మంగళవారం రాత్రి సారె సమర్పణ జరిగింది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి సారెను తీసుకువెళ్లి గ్రామాల్లోని పెద్దలకు అందజేశారు. గ్రామస్థులు, జాతర కమిటీ పెద్దలు ఆమెకు సాదర స్వాగతం పలికారు. గంగమ్మ జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన నడివీధి గంగమ్మలను చెవిరెడ్డి లక్ష్మి దర్శించి హారతులు సమర్పించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు ఆమె వెంట ఉన్నారు.

# రాక్షస పాలన సాగిస్తున్న కాంగ్రెస్

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** ధర్మారం మండలంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్వహించిన ప్రెస్ మీట్‌కు కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీసులకు అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడికి పాల్పడిన విషయాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్రంగా ఖండించారు. ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిచి ఏడాది కాలం అయినప్పటికీ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఏ పని చేయలేదని, 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేదని విమర్శించడంపై కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంతో ప్రతిక్రియించిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని దృష్టుల నుండి అభివృద్ధి చేసిన కెసిఆర్ నాయకత్వం కింద అనేక గ్రామాలు పచ్చదనం మరియు సస్యశ్యామలంగా మారాయని కొప్పుల ఈశ్వర్ అన్నారు. అయినా ధర్మపురి నియోజకవర్గంలో అభివృద్ధి ఎలా జరిగినదీ ప్రశ్నించే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ పార్టీ అడ్డుపెట్టడంతో దాడులకు పాల్పడినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో అబద్ధాలు చెప్పి హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకపోవడం వల్ల ప్రజల ఆగ్రహం ఉన్నప్పటికీ ప్రశ్నించే వారిని దాడి చేస్తారని కొప్పుల ఈశ్వర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి ఏం జరిగింది? ముఖ్యమంత్రి కూడా 'మాకు ఏమీ లేదు, అప్పు ఇవ్వడం లేద' అని చెప్పడం మనకు నిదర్శనం అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో వాగ్దానాలు అమలు కాకపోవడం తీవ్ర విమర్శకు గురిచేస్తోంది. దళిత బంధు పథకాన్ని కేసీఆర్ వినూత్నంగా ప్రవేశపెట్టిన మంచి కార్యక్రమంగా గుర్తు చేసి, ధర్మపురి నియోజకవర్గంలో 2200 మందికి దళిత బంధు మంజూరు చేయబడిందని, ఆర్థిక సహాయం ఇప్పించకపోవడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను మోసం చేస్తున్నదని అన్నారు. దళిత బంధు గురించి మాట్లాడే హక్కు ఈ ప్రభుత్వం వద్ద లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి నిజాయతీ ఉంటే, ఎస్సీ డిక్లరేషన్ అమలు చేసేది ఎక్కడ అని ప్రశ్నిస్తూ, దాడులు, దౌర్జన్యాలు ప్రజాస్వామ్యానికి హానికరమని హెచ్చరించారు. పోలీసులను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం పరిపాలనా పద్ధతి కాదు, ప్రజలకు అభివృద్ధిని చూపించాలి అని అన్నారు. ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పనిచేస్తే ధర్మపురి నియోజకవర్గంలో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తుందంటూ, రెండు లక్షల కెపాసిటీ కలిగిన వంతెన, నీటి ట్యాంక్, పైప్‌లైన్, ప్రత్యామ్నాయ మిషన్ భగీరథ వంటి ప్రాజెక్టుల గురించి వివరించారు. మొత్తానికి అధికారం వచ్చిన తర్వాత ప్రజలను మెప్పించే విధంగా పనిచేయాలని, దౌర్జన్యాలకు పాల్పడితే బీఆర్ఎస్ పార్టీ దీన్ని సహించదని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్ అరాచకాలు తాళలేక కాంగ్రెస్‌ను గెలిపించారు

- 2004కి ముందు కొప్పుల ఈశ్వర్ ఆస్తులు ఎంత? ఇప్పుడు ఎంత?
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రకటన



**నేటి సాక్షి, ధర్మపురి ప్రతినిధి (గుండ ప్రశాంత్ గౌడ్):** బీఆర్ఎస్ అరాచకాలు తాళలేకనే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తాను గెలిచే అవకాశం ఉన్నా, రాజకీయ కుట్రలతో తన విజయం దక్కకుండా చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి, అరాచకాలకు ప్రతీకారంగా ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు కడుతూ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. కొప్పుల ఈశ్వర్ మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేయలేని పనులను తాము చేస్తున్నామని చెప్పారు. 2004కి ముందు, ప్రస్తుతం కొప్పుల ఈశ్వర్ ఆస్తుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు సహనంతో వ్యవహరించామని, కానీ ఇప్పుడు మరింత తట్టుకోలేమని స్పష్టం చేశారు. డిఎంఎఫ్టి నిధులను హరీష్ రావు, కేటీఆర్ తీసుకుంటుంటే అప్పటికి ఎందుకు మౌనమై ఉన్నారని ప్రశ్నించారు. మేడారం నుంచి నీళ్లు దోచుకెళ్తున్న విషయంపై కూడా ఎందుకు మాట్లాడలేదని విమర్శించారు. అదనపు టీఎంసీ పేరుతో వెల్గటూర్ వద్ద రైతుల విలువైన భూములను తక్కువ ధరకు సేకరించి, పోలీసుల సహాయంతో లాక్కునే పక్షపాత చర్యలను తీవ్రంగా ఖండించారు. ఎంపీగా పోటీ చేసి వెంకటస్వామి గారి వంశీపై ఓడిపోయినప్పటి నుంచి మీ పార్టీపై ప్రజల విశ్వాసం తగ్గిపోయిందని పేర్కొన్నారు. ఇథనాల్ ప్రాజెక్టు పట్ల ప్రజల పక్షాన పోరాడుతున్నందుకు నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి, ఇప్పుడు పోలీసులను మాపై దాడికి వాడటం నిజానికి ఎంతవరకు సమంజసమో ఆలోచించాల్సిందని ప్రశ్నించారు.

# గిరిజన యువకుడిపై థర్డ్ డిగ్రీనా?

**మూత్రం రాకుండా కొడుతారా?**

**ఎస్సైని వెంటనే సస్పెండ్‌చేయాలి**

**ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు**





**నేటి సాక్షి, మహబూబాబాద్ (భూక్యా రవినాయక్):** గిరిజన యువకుడిపై థర్డ్‌డిగ్రీ ఉపయోగించిన ఎస్సై గిరిధర్‌ను వెంటనే సస్పెండ్‌చేయాలని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు భీమా నాయక్ డిమాండ్‌చేశారు. గిరిజన యువకుడ్ని విచక్షణ రహితంగా చితకబాదడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన యువకుడు తప్పు చేస్తే, చట్టప్రకారం శిక్షించాలని, కానీ మూత్రం రాకుండా కొట్టే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. కోర్టుకు పంపించాల్సిన కేసును, ఎఫ్ఐఆర్ చేసి, థర్డ్ డిగ్రీతో హ్యాండిల్ చేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చని వాపోయారు. చట్టాన్ని పరిరక్షించాల్సిన వారే చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం దారుణమన్నారు. ఈ ఉదంతంలో, బెల్లం బస్తాతో వెళుతున్న వ్యక్తిని వెంబడించిన ఇద్దరు కానిస్టేబుళ్లు ₹30 వేలు, ఫోన్లు లాక్కున్నారని బాధితుడు ఆరోపిస్తున్నాడన్నారు. "మేము మీ దగ్గర నుంచి 30 వేలు లాక్కున్నట్టు ఎస్సైకి చెప్తే, నీ మీద కేసు చేపిస్తాం.. లేదంటే వదిలేస్తాం" అని కానిస్టేబుళ్లు బ్లాక్ మెయిల్ చేశారని బాధితులు వాపోయారు. ఇది దోపిడీ లేదా దొంగతనం కిందికి వస్తుందని, చట్టాన్ని రక్షించాల్సిన వారే నేరాలకు పాల్పడడం ఎంత వరకు సబబు అని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా, మేము డబ్బు లాక్కున్నట్టు ఎస్ఐకి చెప్పవద్దని బెదిరించడం బ్లాక్మెయిల్ కిందికి వస్తుందని, ఆ తరువాత కొద్దిసేపటికే ఎస్ఐ ఘటనా స్థలానికి వచ్చి, బాధితుడిని బీభత్సంగా కొడుతూ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని, అక్కడ కూడా విపరీతంగా కొట్టారని ఆరోపిస్తున్నారు. పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగంతో బాధితుడు స్పృహ తప్పిపోయాడని, అంతేకాకుండా మూత్రం పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నడవలేని స్థితిలో ఉన్న బాధితుడిని హుటాహుటిన ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. పోలీస్ కస్టడీలో నిందితులను శారీరకంగా హింసించడం పూర్తిగా చట్ట విరుద్ధం మరియు అమానవీయం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (జీవించే హక్కు) ప్రకారం ఇది పౌరుల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన. సుప్రీంకోర్టు అనేక సందర్భాలలో థర్డ్ డిగ్రీ పద్ధతులను తీవ్రంగా ఖండించింది. బాధితుడు స్పృహ తప్పిపోయి, మూత్రం ఆగిపోయేంత తీవ్రంగా కొట్టడం అనేక సెక్షన్ల కింద శిక్షార్హమైన నేరం. చట్ట విరుద్ధంగా వ్యవహరించి, ఒక మనిషి ప్రాణానికే ప్రమాదం తెచ్చిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారి తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
బుధవారం
21 మే 2025





# మళ్లీ..మాటల యుద్ధం!



## జీవన్ రెడ్డి వర్సెస్ సంజయ్

- గాంధీభవన్ సాక్షిగా జగిత్యాల పంచాయతీ..
- పట్టించుకోని పార్టీ పెద్దలు.. పిసిసి
- నలిగిపోతున్న ద్వితీయశ్రేణి
- గత కొంత కాలంగా 'కాంగ్రెస్ లో ఇదే హాట్ టాపిక్'

**నేటి సాక్షి, జగిత్యాల (రాధారపు నర్సయ్య)** గాంధీ భవన్ సాక్షిగా.. మళ్లీ మాటల యుద్ధం మొదలైంది.! రాజకీయ కురువృద్ధుడు.. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి.జీవన్ రెడ్డికి.. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు మధ్య మరోసారి మాటల యుద్ధానికి తెరలేచింది.కాంగ్రెస్ పార్టీలో వీరిద్దరి మధ్య 'పచ్చగడ్డి' వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొంది.ఈ ఇద్దరి పంచాయతీ తెంపలేక అటు పార్టీ పెద్దలు తలలు పట్టుకుంటే..ఇటు ఇరువర్గాల మధ్య ఛోటా - మోటా కార్యకర్తలు 'అడకత్తెరలో పోకచెక్కల్లా' నలిగిపోతున్నారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో 'వీరి లడాయి' ప్రభావం ఎలాంటి ఫలితాన్నిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.!!

## కలిసి పని చేయాలా?

### జగిత్యాల ఎమ్మెల్యేపై జీవన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ కోసం కలిసి పని చేయడానికి సంజయ్ ఎవరు.? ఆయనది ఏ పార్టీ.? అంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత.. మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. అసలు సంజయ్ ఏ పార్టీ ఎమ్మెల్యే నో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్ ను అడిగితే తెలుస్తుందని కామెంట్ చేశారు.జగిత్యాల అభివృద్ధి పై తనకు పూర్తి అవగాహన ఉంది అని జీవన్ రెడ్డి చెప్పుకొచ్చారు.బలహీన వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ముందుంటుందన్నారు.

### కులగణన.. రాజీవ్ గాంధీ ఆలోచన

కులగణన చేయడం వల్ల బలహీనవర్గాలకు న్యాయం జరుగుతోందనేది రాహుల్ గాంధీ ఆలోచన అని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసి అసెంబ్లీలో ఆమోదం పొందేలా చేసి, ఆ తర్వాత గవర్నర్ ఆమోదంతో కేంద్రానికి పంపించడంతో ఇప్పుడు ఇది కేంద్రం చేతిలో ఉందన్నారు. ఓబీసీల రిజర్వేషన్ లు కూడా రాష్ట్రాలకు అనుగుణంగా చేయాలని కోరారు.

## ఎనిమిది సార్లు ఓడిపోయిన వ్యక్తి జీవన్ రెడ్డి.!

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఫైర్

గాంధీ భవన్ సాక్షిగా జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సంజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి అత్యధిక సార్లు ఓడిపోయన వ్యక్తి జీవన్ రెడ్డి అని సెటైర్లు వేశారు. ఆయన ఏకంగా ఐదు సారు ఎమ్మెల్యేగా, మూడు సార్లు ఎంపీగా ఓడిపోయాడని ఫైర్ అయ్యారు. గాంధీభవన్ లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నారని ఎద్దేవా చేశారు .తన విషయంలో జీవన్ రెడ్డి పూర్తిగా సహనం కోల్పోయి మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే సంజయ్ కామెంట్ చేశారు. సహనం కోల్పోయి మాట్లాడితే ప్రజలు కూడా ఒప్పుకోరన్నారు. నేను ఇండిపెండెంట్ కాదు.. ప్రజలకు సేవ చేసే కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి జగిత్యాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నానని సంజయ్ పేర్కొన్నారు. గాంధీభవన్ లో కూర్చొని జీవన్ రెడ్డి నన్ను ఇండిపెండెంట్ అంటున్నాడు ఇది ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా జగిత్యాలలో డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించినట్లు చెప్పారు. 'భూస్వాములు' అని సంబోధిస్తున్నారు.. మేం ఏ అరాచకాలు చేయలేదు.. మమ్మల్ని ఎవరూ చంపలేదు.. మేం ఊరు విడిచి వెళ్లలేదని ఘాటుగా వ్యాఖ్యానించారు. మీడియా ముఖంగా మాజీ పిసిసి అధ్యక్షుడు డి.శ్రీనివాస్ తనయుడు బీజేపీ ఎంపీ అభ్యర్థి అరవింద్ కు ఓటు వేయాలని జీవన్ రెడ్డి చెప్పలేదా..? అని ఎమ్మెల్యే సంజయ్ ప్రశ్నించారు.ఎవరు ఎంత అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డిని ఓడగొట్టారు.. నన్ను గెలిపించారు..

### జీవన్ రెడ్డి అనుచరులు..నోరు జాగ్రత్త

జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. నేను అలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోను.. సహించనని హెచ్చరించారు. అటూ ప్రజలూ ఒప్పుకోరు అని.. జీవన్ రెడ్డి తన స్థాయికి తగ్గట్టుగా రాష్ట్ర..దేశ అభివృద్ధికి తగిన సలహాలు.. సూచనలు ఇచ్చుకుంటూ తన హుందాతనాన్ని కాపాడుకుంటే మంచిదని చెప్పుకొచ్చారు.

### హాట్ టాపిక్.!

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్.. జీవన్ రెడ్డి ముచ్చట రోజురోజుకూ హాట్ టాపిక్గా మారుతోంది.గత కొద్దికాలంగా జగిత్యాల కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వర్సెస్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నట్లుగా పరిస్థితి తయారయింది. సందర్భం వచ్చిన ప్రతీసారి ఈ ఇద్దరు నాయకులు ఒకరిపై ఒకరు చేసుకుంటున్న విమర్శలు అటు కాంగ్రెస్ పార్టీతో పాటు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారుతున్నాయి.వీరిద్దరి మధ్య జరుగుతున్న మాటల యుద్ధం రానున్న స్థానిక ఎన్నికల్లో ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న అభిప్రాయాలు ద్వితీయ శ్రేణి నాయకులను కలవరపెడుతోంది.ఇది ఓ రకంగా చెప్పాలంటే.. వీరిద్దరి పంచాయతీ తెంపలేక నాయకులు.. ఇటు ఎవరివైపుంటే .. ఎవరికి కోపమోనని తేల్చుకోలేక అడకత్తెరలో పోక చెక్కలా నలిగిపోతున్నారు.!!

